## జాతీయ మెగా లోక్ అదాలత్ లో 6362 కేసుల పరిష్కారం


8లో...




# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 17, నవంబర్ 2025 16 పేజీలు

# స్థానికం పై నేడు కీలక నిర్ణయం

ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం



2లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



- పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు కేటాయించేందుకు అధిష్టానం నిర్దేశం
- పాత రిజర్వేషన్ల అంశాన్ని కేబినెట్ చర్చించే ఛాన్స్
- ప్రభుత్వ ఆదేశాలతో ఎన్నికల నిర్వహణకు సిద్ధమైన ఎన్నికల సంఘం
- బోగస్ ఓట్ల తొలగింపున కు కొనసాగుతున్న సర్ కార్యక్రమం



# డిఫాల్ట్ మిల్లర్లపై కొరడా

16లో...

- సకాలంలో సీఎంఆర్ ఇవ్వని మిల్లులపై చర్యలు
- ఆ మిల్లులకు సీఎంఆర్ ఇవ్వొద్దని పౌరసరఫరాల శాఖ సంస్థ నిర్ణయం
- ధాన్యం కొనుగోలు సజావుగా కొనసాగేందుకు అధికారుల కసరత్తు ముమ్మరం
- ప్రైవేటు గోదాములను లీజుకు తీసుకునేందుకు అధికారులు చర్యలు
- అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలకు వెనకడబోమన్న సంకేతం ఇస్తున్న జిల్లా కలెక్టర్
- అక్రమార్కుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్లు వేగం పుంజుకోనున్న ధాన్యం కొనుగోలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :




# రిజిస్ట్రేషన్ సొమ్ము అందేదెప్పుడో

కోట్లలో పేరుకపోతున్న తిరిగి చెల్లించాల్సిన బకాయిలు

- ధరణిలో స్లాట్ రద్దు చేసుకొని రైతుల ఎదురుచూపులు
- కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న బాధితులు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : రాష్ట్రంలో ధరణి పోర్టల్ ద్వారా భూముల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ తీసుకున్న రైతులు స్లాట్ రద్దయిన తర్వాత రిఫండ్ కోసం ఏండ్ల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంది.

2లో...




9లో...

# హడలెత్తిస్తున్న శునకాలు



- స్వైర విహారం చేస్తున్న వీధి కుక్కలు
- గ్రామీణ ,పట్టణ ప్రాంతాల్లో యదేచ్ఛగా తిష్ట
- ఏ వీధిలో చూసిన శునకాల గుంపులే
- ఏదిపిచ్చికుక్కో..తెలియక భయాందోళనలు
- గొర్రెల మందలపై పంజా విసురుతున్న కుక్కలు
- మృత్యువాత పడుతున్న మూగజీవాలు
- నియంత్రణను పట్టించుకోని అధికారులు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

16లో...

# తిరుమలగిరి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాం





## స్థానికంపై నేడు కీలక నిర్ణయం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వము సన్నద్ధమవుతుంది. అక్టోబర్లో నోటిఫికేషన్ విడుదల చేసింది ఎన్నికల సంఘం. నామినేషన్లను సైతం స్వీకరించేందుకు సిద్ధమయ్యా. ఈ క్రమంలో 42!! బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర హైకోర్టులో పిటీషన్ దాఖలు చేయగా విచారణ జరిపిన కోర్టు ఈనెల 24 కు వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అయితే ప్రభుత్వ మాత్రం పార్టీ పరంగా బీసీలకు 42!! రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు జరిపేందుకు సమాయత్తమవుతుంది. ఈ మేరకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతేకాకుండా జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతో పార్టీలో జోష్ పెరిగింది. ఇదే జోష్ తో స్థానిక సమరంలోకి దూకాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుంది. అందుకే పార్టీ అధిష్టానం వద్ద అనుమతి తీసుకొని పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధమయ్యారు. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలకు వెళ్లడంతో పాటు బీసీలకు మాత్రం 42!! సీట్లు పార్టీ పరంగా కేటాయించి బీసీ వర్గాల నుండి ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా కాంగ్రెస్ పావులు కదుపుతుంది. నేడు జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కూలంకషంగా చర్చించి మంత్రులందరి అభిప్రాయాలను సేకరించి స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఏమి జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నేడు మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో క్యాబినెట్ సమావేశం జరుగుతుంది. ప్రధానంగా ఈ సమావేశంలో స్థానిక సంస్థలు ఎన్నికలపై చర్చించనున్నట్లు సమాచారం. స్థానిక సమరానికి సిద్ధం కావాలని రాష్ట్ర నాయకత్వానికి ఢిల్లీ పెద్దలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలోనే రాష్ట్ర క్యాబినెట్లో పూర్తిస్థాయిలో చర్చించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42!! రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వము జారీ చేసిన జీవో 9 అమలును నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించింది. హైకోర్టులో కేసు విచారణ ఉండగా నిర్ణయం తీసుకోమని సుప్రీంకోర్టు ప్రభుత్వము దాఖలు చేసిన పిటిషన్ను తోసిపుచ్చింది. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జరుగుతున్న జాప్యంపై పలువురు వేసిన మరో కే సును హైకోర్టు విచారణ చేపట్టింది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈ నెల 24 కు వాయిదా వేశారు. పాత రిజర్వేషన్ల ప్రకారము ఎన్నికలకు వెళ్లాలని ఒక ఆలోచన చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. మరోవైపు పార్టీ తరఫున 42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని యోచిస్తున్నారు. నేడు ఈ విషయమై స్పష్టత రానుంది. కాగా క్యాబినెట్ సమావేశము కానున్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సి న చర్యలు కోర్టు కేసు పూర్వాపరాలు ప్రస్తుత స్థితిని వివరిస్తూ పూర్తిస్థాయి నోటు రూపొందించాల్సి ందిగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖను చీఫ్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. దీంతో ప్రభుత్వము స్థానిక సమరానికి సన్నద్ధమవుతుందని పార్టీ శ్రేణులకు సంకేతాలు వచ్చాయి. గ్రామాల్లో మరోసారి ఎన్నికల హడావుడి ప్రారంభం కానుంది. పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు అన్న విషయమై తదుపరి విచారణ జరిగే ఈనెల 24 లోగా సమాచారం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వము నిర్ణయం తీసుకోక తప్పడం లేదు. కేబినెట్ సమావేశంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకున్న వెంటనే ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉన్నట్లు 18న కోర్టుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసే అవకాశాలు కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి కేసు కోర్టులో ఉన్న సంగతి తెలిసిందే. దీంతో ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి . ఆ తర్వాతే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు జరగనున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి రావలసిన 3000 కోట్ల నిధులు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీంతో ముందుగా నిధులు సాధించుకునేందుకు కోర్టు కేసు నుంచి ఉపశమనం పొందేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. 2024 జనవరి 31న గ్రామ పంచాయతీల పదవీ కాలము ముగిసింది. ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. పదవీకాలం ముగిసి 21 నెలలు దాటినప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంఘాల నిధులు విడుదల కాక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుంది. ఈ నేపథ్యంలోనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము సమాయత్తమవుతుంది. ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేసుకుని సిద్ధంగా ఉంది. కేబినెట్ లో స్థానికంపై కీలక నిర్ణయం తీసుకోగానే ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ప్రక్రియను ప్రారంభించనుంది. రాష్ట్ర ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాల కోసం ఎన్నికల సంఘం ఎదురుచూస్తుంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలుపు నేపద్యంలో రెట్టింపు ఉత్సాహంతో స్థానిక సమరానికి సిద్ధం కావాలని పార్టీ అధిష్టానం ఆదేశించిన నేపథ్యంలో గ్రామాల్లో సైతం ఎన్నికలు జరుగుతాయని ఆలోచనలు పార్టీ శ్రేణులు ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 73 మండలాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 23 జడ్పిటిసిలు 235 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 33 జడ్పిటిసిలు, 868 గ్రామపంచాయతీలు, 353 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు, 17 జెడ్పిటిసిలు, 178 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఆయా స్థానాలలో ఎన్నికల నిర్వహణకు అధికారులు పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసి ఉంచారు. ఎన్నికల సిబ్బందిని కూడా నియమించి శిక్షణ కూడా ఇచ్చారు. సమస్యాత్మక గ్రామాలను ఎంపిక చేసి ప్రత్యేక చర్యలను చేపట్టారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో సైతం అదనపు బలగాలను ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ కూడా సిద్ధమైంది. హైకోర్టు స్టే కారణంగా ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఓటర్ల జాబితాలను సైతం సిద్ధం చేసి ప్రకటించారు. నల్లగొండ జిల్లాలో 15,02,203 మంది ఓటర్లు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 4,58,426 మంది ఓటర్లు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 10,04,284 మంది ఓటర్లు ఉన్నారు. ఓటర్ల జాబితా సమగ్రంగా తయారు చేయడంతో పాటు బోగస్ ఓటర్ల తొలగింపునకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమైన సంగతి తెలిసిందే. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2025 (సర్) కార్యక్రమం కొనసాగుతుంది. నియోజకవర్గాల వారీగా సర్వే నిర్వహించి ఓటరు జాబితాలను తయారు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. 2002 ఓటరు జాబితాలను ప్రస్తుతం ఉన్న 2025 ఓటరు జాబితాలతో పోలుస్తారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 29,64,913 మంది ఓటర్లు ఉన్నారు. ఓటర్ల జాబితాల ప్రకారం ఏ, బి , సి, డి గ్రూపులుగా వర్గీకరించి మ్యాప్ చేస్తున్నారు. ఏ కేటగిరిలో 2002 2025 జాబితాలో పేర్లు ఉన్న వారిని గుర్తిస్తారు. బి కేటగిరిలో 38 సంవత్సరాల వయసు పై ఉన్న వారిని, సి కేటగిరీలో 22 నుండి 28 సంవత్సరాల వయస్సు ఉన్న వారిని. డి కేటగిరీలో 18 నుంచి 21 సంవత్సరాలు మధ్య వయసు ఉన్న వారిని గుర్తిస్తారు. జాబితాలను నాలుగు భాగాలుగా విభజించి సరిపోల్చి మొబైల్ యాప్ లో మ్యాపింగ్ చేస్తున్నారు. బిఎల్వోలు క్షేత్రస్థాయిలో ఓటరు జాబితా మ్యాపింగ్ నిర్వహిస్తున్నారు. బి ఎల్ వో లు 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అడుగుతున్నారు. అందులో ఏదో ఒకటి చూపించాలి. దీంతో ఎవరి ఓట్లు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవచ్చు. అన్ని సక్రమంగా ఉంటే కుటుంబ సభ్యుల ఓట్లను ఒకే జాబితాలో చేర్చుతారు. ఇక బోగస్ ఓట్ల నివారణకు సర్ కార్యక్రమం ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధంగా ఉన్నందున నేడు జరిగే కేబినెట్ సమావేశంలో తీసుకునే కీలక నిర్ణయంతో ఇక గ్రామాల్లో స్థానిక ఎన్నికల సందడి ప్రారంభం కానుంది.

## కస్తూర్బా, మోడల్ స్కూల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**మల్యాల, ప్రభాతవార్త**

మల్యాల మండలం లోని కస్తూర్బా పాఠశాలతో పాటు నూకపల్లి లో గల మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు మల్యాల మండల విద్యాధికారి విజయ సింహారావు తెలిపారు,కస్తూర్బా పాఠశాలలో అసిస్టెంట్ కుక్ నియామకానికి మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు , అభ్యర్థులు ఏడవ తరగతి ఉత్తీర్ణత ఉండి వంట చేయడంలో అనుభవం కలిగిన వారు ఈనెల 19న సాయంత్రం 5 లోగా తమ దరఖాస్తులను కేజీబీవీ తాటిపల్లి శివారులో గల పాఠశాలలో అందజేయాలని ఆయన తెలిపారు, మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9550710367 లో సంప్రదించాలన్నారు, అంతేకాకుండా, నూక పల్లి లో గల మోడల్ స్కూల్లో హాస్టల్లో ఏఎన్ఎం పోస్ట్, హెడ్ కుక్, వాచ్ మెన్ (మహిళ) పోస్టుల భర్తీకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏఎన్ఎం పోస్టుకు 45 శాతం ఇంటర్మీడియట్ లో, 45 శాతం ఏఎన్ఎం శిక్షణలో ఉత్తీర్ణత, అదనపు అర్హతలైన బిఎస్సీ నర్సింగ్ ట్రైనింగ్ పొందిన వారు అర్హులని, హెడ్ కుక్ , నైట్ వాచ్మెన్ పోస్ట్ నకు కనీసం పదవతరగతి పాసై, ఏదైనా సెక్యూరిటీ ఏజెన్సీలో పనిచేసిన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంట్నుదని , ఆసక్తి గలవారు ఈ నెల 19న సాయంత్రం 5 లోపు సంబంధిత మోడల్ స్కూల్లో తమ బయోడేటా దరఖాస్తులు అందజేయాలన్నారు, వివరాలకు సెల్ నెంబర్ 9550710567 లో సంప్రదించాలన్నారు

## హాలో మాల చలో డిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

**చొప్పదండి ప్రభాతవార్త,**

రాజ్యాంగం హక్కుల సాధన సభ నవంబర్ 26న జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అధ్యక్షతన హాలో మాల చలో డిల్లీ లో నిర్వహించే కార్యక్రమ పోస్టర్ ను చొప్పదండి లో మాలమహానాడు చొప్పదండి అసెంబ్లీ ఇంచార్జి కునమల్ల చంద్రయ్య ఆవిష్కరించారు. దేశాన్ని పాలిస్తున్న పాలకులు సనాతధర్మం పేరిట ఎస్సీ,ఎస్టీ,బి సీ లకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ.. జరుపుతున్న దాడులు,హత్యలు,అకృత్యాల పై మాలమహానాడు పోరాటం చేస్తుంద న్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిట్ట మనోహార్, ఉపాధ్యక్షుడు కళ్యాం రాజు,పట్టణ అధ్యక్షుడు సంబోజి సునీల్,యూత్ అధ్యక్షుడు కాయిత సాయికృష్ణ,కట్కోకోల లక్ష్మణ్,పాల్గొన్నారు.

## వయోవృద్ధుల అవసరాలను గుర్తించాలి

**చిట్యాల, నవంబర్ 16, ప్రభాతవార్త,**

ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని చిట్యాల మండలం లో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సమావేశం స్థానిక మున్సి పాలిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి హాజరై మాట్లాడుతూ సమాజంలో 11 శాతం ఉన్నటువంటి సీనియర్ సిటిజన్స్ ప్రభుత్వాలు వీరికి పెన్షన్తో పాటు వారి యొక్క ఇబ్బందు లను వారి యొక్క అవసరాలు గుర్తిస్తూ తిరిగి ఎంతో ప్రాముఖ్యత నివాసం ఉందని వీరి కోసం తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం 2007 ని సమర్థంగా అమలు చేయాల్సి న అవసరం ఉన్నదని ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ సంఘ నాయకులు పామనగుండ్ల ము, ముత్తిలింగం, జిల్లా సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ సొమ్ము అందేదెప్పుడో ..!

### ధరణిలో స్లాట్ రద్దు చేసుకొని రైతుల ఎదురుచూపులు
### కోట్లలో పేరుకపోతున్న తిరిగి చెల్లించాల్సిన బకాయిలు
### కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న బాధితులు

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

రాష్ట్రంలో ధరణి పోర్టల్ ద్వారా భూముల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ తీసుకున్న రైతులు స్లాట్ రద్దయిన తర్వాత రిఫండ్ కోసం ఏండ్ల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంది. సాంకేతిక సమస్యలు, పోర్టల్ లోపాలు, ధరణి డేటా క్లాష్లు కారణంగా రద్దైన స్లాట్ల సంఖ్య భారీగా పెరిగింది. దీంతో తిరిగి పొందాల్సి న రిజిస్ట్రేషన్ ఫీజులు కోట్లలో చేరి ప్రభుత్వ ఖాతాల్లోనే నిలిచిపోయాయి.

ఆన్లైన్ వ్యవస్థ.. కానీ సమస్యలే ఎక్కువే...

ధరణి ప్రారంభించినప్పుడు ప్రజలకు పారదర్శక సేవలు, వేగవంతమైన రిజిస్ట్రేషన్ అన్నవే హామీ ఇచ్చారు. కానీ వాస్తవంలో మాత్రం రైతుల బాధలు పెరిగాయి.పోర్టల్లో స్లాట్ కొట్టడానికి రైతులు అర్ధరాత్రి నుంచి కూర్చుని ప్రయత్నాలు చేస్తుంటారు. స్లాట్ వచ్చిన తర్వాత అవసరమైన డాక్యుమెంట్లు సిద్ధం చేసుకుని రిజిస్ట్రేషన్కు వెళితే సాంకేతిక లోపం అంటూ స్లాట్ రద్దు అవుతోంది. దీంతో రిజిస్ట్రేషన్ కు, ముటేషన్ కు డబ్బులు చెల్లించి అనివార్య కారణాలవల్ల తమ స్లాట్లను రద్దు చేసుకుంటే చెల్లించిన వేలాది రూపాయలు తిరిగి రాక నిత్యం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ అనేకమంది బాధితులు చెప్పుల అరిగేలాతిరుగుతూనే ఉన్నారు. ఈ పరిస్థితి 2020 నవంబర్ 20 తర్వాత నుంచి నేటి వరకు కొనసాగుతూనే ఉంది. ఐదేళ్లు గడిచిపోతున్న స్లాట్ చేసుకుని రద్దు చేసుకున్న వేలాది రూపాయలు ఏ ఒక్క రైతుకు నయా పైసా తిరిగి చెల్లించినదాఖలాలు లేకపోవడంతో అనేకమంది బాధిత రైతులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు

తిరిగివచ్చేది ఎప్పుడో ఎవరూ చెప్పరు...

రిజిస్ట్రేషన్ శాఖలో కొనుగోలు చేసిన భూమిని పట్టా మార్పిడి కోసం 7.5 శాతంచొప్పున ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ ఫీజును చెల్లించి స్లాట్ బుక్ చేసుకొని అనివార్య కారణాలవల్ల పట్టా మార్పిడి రద్దు చేసుకుంటే సదరు డబ్బులు ప్రభుత్వ ఖజాలోనే చేరిపోతున్నాయి. ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ ఫీజు పేరు మీద చెల్లించిన వేలాది రూపాయలు ప్రభుత్వ ఖాజనలోచేరి ఏండ్లు గడిచిపోతున్నాయి తప్ప తిరిగి బాధిత రైతు కుటుంబాలకు చేరడం లేదు. విసిగి వేసారిగ్రామాల నుంచి రైతులు మండల తహసీల్దార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్, జిల్లా రెవెన్యూ కార్యాలయాలు అంటూ చుట్టేస్తున్నా ఒకే సమాధానం,మీ ఫైల్ ప్రాసెస్లో ఉందని వ్యక్తం అవుతుందే తప్ప సమస్య మాత్రం తీయడం లేదు.పొలం అమ్మి, వెంటనే అప్పులు తీర్చాలనుకున్నాం,కానీ మా రిజిస్ట్రేషన్ సొమ్ము మూడు నెలలైంది, ఇంకా రాలేదు,మేము చెల్లించిన డబ్బు ఎక్కడుంది? ఎవరి వద్ద నిలిచిపోయింది? ఎందుకు తిరిగి ఇవ్వడం లేదు?" అంటూ ఒక బాధితుడు ప్రశ్నించాడు. దీంతో బాధితులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాటవేసి ధోరణి అవలంబిస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం మార్గం చూపడం లేదుఎక్కడ ఆగుతున్నాయి ఫైళ్లు..?పరిశీలనలో తెలిసిన విషయాలు!!వ్యవస్థను పర్యవేక్షి ంచే ఉన్నతాధికారుల వద్ద స్పష్టమైన కార్యాచరణ లేదు.డేటా అప్డేట్, వెరిఫికేషన్, రిఫండ్ రిపోర్టుఈ మూడు దశలలో ఫైళ్లు నిలిచిపోవడంతో, రైతు చెల్లించిన ప్రతి రూపాయి ప్రభుత్వ ఖాతాలోనే లాక్ అవుతోంది.సమస్య పరిష్కారం ఎప్పుడో..రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో ధరణి పోర్టల్ పనితీరు, రిజిస్ట్రేషన్ రిఫండ్ వ్యవస్థపై ప్రత్యేక సమీక్ష చేపట్టే అవకాశం ఉందని సమాచారం.అయితే రైతుల ప్రశ్న మాత్రం ఒక్కటే.మేము చెల్లించిన డబ్బు ఎప్పుడు వస్తుంది?ప్రస్తుత పరిస్థితుల్లో స్పష్టమైన గడువు లేకపోవడంతో, రైతుల్లో అనిశ్చితి మరింత పెరుగుతోంది.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**టీఎస్ జేయు ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు**

**పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదు**

**పాల్గొన్న జి.డబ్ల్యు.ఎం.సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి**



వరంగల్ సిటీ నవంబర్ 16 ప్రభాతవార్త



సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, జర్నలిస్టుల స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. ఆదివారం నగరంలోని 22వ డివిజన్ పరిధి వాసవి కాలనీ ఇన్నర్ వీల్ క్లబ్ లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని (నేషనల్ ప్రెస్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య, నేత్ర పరీక్ష రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టి.ఎస్.జే.యు) వరంగల్ జిల్లా బాధ్యులకు అభినందనలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా స్వేచ్ఛకు, పరిధికి భంగం కలిగించేలా ఎవరూ కూడా ప్రవర్తించకూడదని అన్నారు. సమాజంలో నెలకొన్న సమస్యలను వెలికి తీసి సమాజాభివృద్ధికి ప్రతి జర్నలిస్టు కృషి చేయాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న జర్నలిస్టు వృత్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. వృత్తి బాధ్యతతో పాటు సామాజిక బాధ్యతగా టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కందికొండ మోహన్, ఆవునూరి కుమారస్వామి, బీజేపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, మట్వాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు, ఇంతేజార్ గంజ్ ఇన్స్పెక్టర్ షకూర్, ఏజే మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ రమేశ్, ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోడిమాల శ్రీనివాసరావు, వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గజ్జె గోవర్ధన్, టీఎస్ జె యు రాష్ట్ర నాయకులు నాగరాజు, నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, గంగరాజు, కృష్ణ, కోశాధికారి సత్యం, కార్యవర్గ సభ్యులు శ్రీహరి, సురేష్, రాజు, అశోక్, అవినాష్, డా.దయాకర్ వైద్య బృందం, ఎంజీఎం బ్లడ్ బ్యాంకు సిబ్బంది, శరత్ ఐ హాస్పిటల్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి

**రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**



నవంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండలోని విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని విజయ డెయిరీని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విజయ డెయిరీ లో ప్రస్తుతం వినియోగిస్తున్న మిషనరీని మంత్రి పరిశీలించారు. మిషనరీ గురించి వివరాలను అధికారులు మంత్రి కి వివరించారు. డెయిరీలోని ల్యాబోరేటరీ, కోల్డ్ రూమ్, మిల్క్ ప్యాకింగ్ విభాగం, ప్రాసెసింగ్ యూనిట్, తదితర విభాగాలను మంత్రి పరిశీలించారు. ఈ డెయిరీని 1969లో ప్రారంభించారని, 15వేల లీటర్ల సామర్థంతో డెయిరీ నడుస్తుందని, డెయిరీని ఆధునిక టెక్నాలజీతో ఒక లక్ష సామర్థంతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేలు, అధికారులు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రథమ ప్రాధాన్యం కింద డెయిరీని అభివృద్ధి చేసేందుకు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి డెయిరీ అభివృద్ధి విషయమై సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్) సమర్పించాలని కలెక్టర్ను సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పాల ఉత్పత్తిదారుల సమాఖ్య ప్రతినిధులతో మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ నవంబర్ 16 ప్రభాతవార్త




ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం పాఠశాలను నిర్వహించిన శ్రీ చైతన్య పాఠశాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు మూడావత జగన్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం క్లాస్ లు జరుగుతున్న విషయమై శ్రీ చైతన్య పాఠశాలకు చేరుకొని నిర్వాహకులను ప్రశ్నించినట్లు చెప్పారు. స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు మానసిక ఒత్తిడి పెరిగేలా క్లాసులు నిర్వహిస్తూ సరైన సమాధానం చెప్పడం లేదన్నారు. స్కూల్ పై చర్యలు తీసుకునే వరకు ఆందోళన చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సభ్యులు వెంకటేష్, సుభాష్, కిరణ్, హేమంత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు

### అనారోగ్యంతో నిందితుడు మృతి

హుజుర్‌నగర్ క్రైమ్, నవంబరు16, ప్రభాతవార్త:

అనారోగ్య కారణాలతో రిమాండ్ లో ఉన్న నిందితుడు మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు వివరాల ప్రకారం కోదాడ సర్కిల్ పరిధిలోని చిలుకూరు పోలీసు స్టేషన్ లో నమోదైన ఓ కేసులో నిందితుడు గా ఉన్న కర్ల రాజేష్ (35) కోర్టు ఆదేశాలతో ఈ నెల 10 నుంచి హుజూర్ నగర్ సబ్ జైల్ లో రిమాండ్ ఖైదీ గా ఉంటున్నాడు. ఈ క్రమంలో రాజేష్ ఈ నెల 16 న శ్వాస సంబంధమైన సమస్యలతో ఇబ్బంది పడుతుంటే జైలు అధికారులు హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. డాక్టర్ల సూచన మేరకు మెరుగైన ట్రీట్మెంట్ కోసం సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. రాజేష్ ఆరోగ్య పరిస్థితి విషమిస్తుండటంతో ప్రత్యేక బందోబస్తు నడుమ హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందిస్తుండగా రాజేష్ మృతి చెందాడు. రాజేష్ మృతి కి హృద్రోగ సమస్య ( కార్డియాక్ అరెస్టు) అని ఆసుపత్రి వర్గాలు చెప్పినట్లు సి ఐ తెలిపారు. హుజూర్ నగర్ సబ్ జైల్ సూపరిండెంట్ మగత నాయక్ ఫిర్యాదు మేరకు ఎస్ ఐ మోహన్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ చరమందరాజు తెలిపారు. నిబంధనల ప్రకారం మెజిస్ట్రేట్ చే శవ పంచనామ ,నిపుణులైన డాక్టర్ల బృందంతో పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ఘటనపై సోషల్ మీడియా లో ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని వారిని సాంకేతికంగా గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు సి ఐ హెచ్చరించారు.

### నిడిగొండ త్రికూటాలయంలో ఘనంగా కార్తీకదీపాలు

రఘునాథపల్లి, నవంబరు 16 ప్రభాతవార్త :



రఘునాథ పల్లి మండలంలోని నిడిగొండలోని త్రికూటాలయంలో ఆదివారం కార్తీకమాస దిపోత్స వాలను కన్నుల పండువగా నిర్వహిం చారు. ఈసందర్భంగా త్రికూటా లయానికి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి కార్తీకదీపాలను వెలిగించారు. దీంతో మహిళలు వెలిగించిన దీపాల కాంతుల్లో త్రికూటాలయం కాంతులీనింది. అనంతరం భక్తులు శివనామస్మరణతో ఆలయం మార్మోగింది.

## వైభవంగా ఆకాశదీపోత్సవములు



మేళ్ళచెర్వు, నవంబర్ 16 ప్రభాత వా

స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ దుర్గాదేవి, శ్రీగణపతి ఆలయాలలో శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో ఆదివారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆకాశదీపోత్సవములు, దీపపూజలు, కార్తీక, దామోదర ఆరాధనలు, శ్రీవిష్ణుసహస్ర నామపారాయణములు, పంచామృత అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దీప ప్రార్థనలు గోమాతకు పూజలు, దైవ నామ స్మరణ భజనలు, ఆకాశదీపోత్సవములు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూనెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి, తో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.కార్య నిర్వహణాధికారి నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

## తెలంగాణ సర్కిల్ ఆర్గనైజ్ సెక్రటరీగా కిష్టయ్య

కాటారం, నవంబర్ 16, ప్రభాతవార్త

సూర్యాపేటలో జరిగిన ఐదవ ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవకు ఎలక్షన్స్ జరిగిన దానిలో తెలంగాణ సర్కిల్ ఆర్గనైజ్ సెక్రెటరీగా కుదుదుల కిష్టయ్య నియామకం అయ్యారు. ఈ మేరకు కిష్టయ్య రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నా నట్లు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం తపాల శాఖలో జరుగుతున్న విషయం లపై కులంకుశంగా చర్చించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బ్రిటిష్ గవర్నమెంట్ పెట్టే చట్టాలు ఇప్పటికీ అమలులో ఉన్నవని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే కార్మికులకు న్యాయం జరగలేదని వారు పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో ఎన్నో సేవలు చే స్తున్న గ్రామీణ సేవకులకు న్యాయం జరగలేదని, జరిగే వరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలిండియా గ్రామీణ డాగ్ సేవక్ ఆల్ ఇండియా కార్యదర్శి పాల్గొన్నారు.

## కళ్యాణ మండపానికి విరాళం



నడిగూడెం, నవంబర్ 16, ప్రభాతవార్త:

స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళం అందజేశారు. నడిగూడెం గ్రామానికి చెందిన బీరవెల్లి వెంకటరామ నరసమ్మ జ్ఞాపకార్థం కుమారుడు బీరవెల్లి పిచ్చిరెడ్డి, రామ నర్సమ్మ దంపతులు రూ.16,116 రూపాయలు ఆదివారం విరాళంగా అందజేశారు.దేవలయ కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి వెంకటరత్నం కార్యదర్శి కొండ వెంకట సత్యనారాయణ ,కోశాధికారి వందనపుసూర్యప్రకాశరావు,ఉపాధ్యక్షులు చెన్నూరి వెంకటేశ్వర్లు (బాబు) బుస్సా మహేష్ , దివ్వెల శ్రీనివాసరావు , గజ్జిఅప్పారావు, వందనపు మోహన్ రావు,వందనపు దయాకర్, బోనగిరి ఉపేందర్, వందనపు చంద్రమోహన్‌దాతలను అభినందించారు. దాతలు ముందుకొచ్చి కళ్యాణ మండప నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలని కోరారు.

## మునగాల లో అన్న ప్రసాద వితరణ



మునగాల ,నవంబర్ 16, ప్రభాతవార్త

:మునగాల మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, దాతల సహకారంతో నిత్య అన్నదానం నిర్వహిస్తున్నట్లు శ్రీను గురుస్వామి తెలిపారు. అయ్యప్ప భక్తులతో పాటు శివ భక్తులు వివిధ మాలాధారణ భక్తులకు పూజలతోపాటు ప్రసాద వితరణలో భాగస్వామ్యులు అవుతున్నట్లు చెప్పారు. ఆలయ అభివృద్ధి కి కృషిచేసిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.




## టెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

నడిగూడెం, నవంబర్ 16, ప్రభాతవార్త

టెట్ దరఖాస్తుల స్వీకరణ ఈనెల 15న ప్రారంభమైంది. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగం పొందాలంటే టెట్ క్వాలిఫై కావలసి ఉండడంతో అభ్యర్థులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. టీటీసి, బీఈడీ పూర్తి చేసిన వారికి ఉపాధ్యాయ అర్హత పరీక్ష కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈనెల 29 వరకు టెట్ దరఖాస్తులను స్వీకరిస్తారు. 2026 జనవరి 3 నుంచి 31 వరకు ఆన్లైన్ లో టెట్ నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. గత సంవత్సరం జిల్లాలో టెట్ పరీక్షకు 5000 వరకు అభ్యర్థులు హాజరైనారు. ఈసారి అభ్యర్థుల సంఖ్య మరింత పెరగనుంది. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉన్నవారు కూడా టెట్ క్వాలిఫై కావాల్సిందేనని ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. వారు కూడా టెట్ పరీక్ష రాసేందుకు దరఖాస్తులు చేసుకుంటారు. ఇంతకుముందు టెట్ క్వాలిఫై అయిన వారు మరిన్ని మార్కులు పొందేందుకు దరఖాస్తులు చేసుకోను న్నారు. 1995 నుంచి డిఎస్సి 2024 వరకు ఉపాధ్యాయులుగా నియమి తులైన వారు టెట్ క్వాలిఫై కావాల్సిందేనని ఉన్నత విద్యా మండలి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయులు 3800 మంది ఉండగా ఇందులో 1800 మంది వరకు టెట్ క్వాలిఫై అయ్యారు. మిగిలిన రెండు వేల మంది టెట్ క్వాలిఫై కావలసి ఉండగా దరఖాస్తులు చేసుకోక తప్పదు. అంతేకాకుండా ఇన్ సర్వీస్ టీచర్లు తప్పక పరీక్ష రాయాల్సిందేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఇన్ సర్వీస్ లో ఉన్న ఎస్టీటీలో పేపర్ 1, స్కూల్ అసిస్టెంట్లు పేపర్ 2 పరీక్ష రాయాల్సి ఉంటుంది. బీఈడీ పూర్తిచేసిన అభ్యర్థులు టెట్ పరీక్ష రాసేందుకు కోచింగ్లు కూడా తీసుకుంటున్నారు. క్వాలిఫై తో పాటు ఎక్కువ మార్కులు సాధించేందుకు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఈసారి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## నత్త నడకన అపార్ నమోదు

నడిగూడెం, నవంబర్ 16, ప్రభాతవార్త :

జిల్లాలో అపార్ నమోదు ప్రక్రియ నత్త నడకన సాగుతుంది. ఇప్పటివరకు జిల్లాలో 61!! మాత్రమే పూర్తయింది. విద్యార్థుల సమగ్ర సమాచారాన్ని పొందుపరిచేందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఆటోమేటెడ్ పర్మనెంట్ అక్కడ మీకు ఎకౌంటు రిజిస్ట్రీ ని ప్రవేశపెట్టింది. గుర్తింపు కార్డులకు సంబంధించి విద్యార్థుల వివరాల నమోదుకు అవాంతరాలు ఎదురవుతున్నాయి. సంవత్సర కాలంగా నమోదు జరుగుతుంది. ఇప్పటివరకు 61.26 శాతం మాత్రమే జిల్లాలో నమోదయింది. ఆధార్, యు డై స్ లలో విద్యార్థుల సమగ్ర వివరాలు ఒకే రకంగా ఉంటేనే అపార్ లో నమోదు అవుతుంది. న్యూ డేస్ లో తప్పులు ఉండటంతో ఆపారులో పేర్లు సక్రమంగా నమోదు కావడం లేదు. జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఐడి ను కేంద్రం ప్రభుత్వం జారీ చేస్తుంది. దీంతో విద్యార్థులు అన్ని ధ్రువపత్రాలను డిజిటల్ లాకర్లు భద్రపరచుకునే అవకాశం ఉంటుంది. అధికారులకు జిల్లాలోని విద్యాసంస్థలలో చదివే విద్యార్థుల పూర్తి సమాచారం తోపాటు డ్రాప్ అవుట్స్ వివరాలు తెలుస్తాయి. అపార్ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులు ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో 1319 ఉండగా విద్యార్థులు 1,47, 603 మంది ఉన్నారు. ఇప్పటివరకు 90,435 మంది అపార్ నమోదు చేసుకున్నారు. 57,000 వేల మంది నమోదు చేసుకొని వారు ఉన్నారు. అధికారులు ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయులు అపార్ నమోదు ప్రక్రియ వేగవంతం చేశారు.

## వారోత్సవాలకు నోచని గ్రంథాలయాలు

నడిగూడెం, నవంబర్ 16, ప్రభాతవార్త :


విద్యార్థులు, యువతి యువకులకు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడే గ్రంథాలయాలు ఈ సంవత్సరం వారోత్సవాలకు నోచుకోలేదు. బాలల దినోత్సవం సందర్భంగా ఈనెల 14న గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం కావలసి ఉంది. ఆయా మండలాలలోని శాఖా గ్రంథాలయాలకు ఎలాంటి సెస్ ఇవ్వకపోవడంతో వారోత్సవాలు ప్రారంభం కాలేదు. నవంబర్ 14న వారోత్సవాలు ప్రారంభించి వారం రోజులపాటు రోజుకు కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తారు. జిల్లాలో 18 గ్రంథాలయాలు ఉన్నాయి. సూర్యాపేట మినహా జిల్లాలోని ఏ గ్రంథాలయంలో వారోత్సవాలు జరగడం లేదు. జిల్లా గ్రంథాలయం నుంచి ప్రతి సంవత్సరం 3000 వేల రూపాయలు శాఖా గ్రంథాలయాలకు కేటాయిస్తారు. ఈసారి ఇవ్వకపోవడంతో వారోత్సవాలు నిలిచిపోయాయి. రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే మండల కేంద్రాల్లోని గ్రంథాలయాల్లో వారోత్సవాలు నిర్వహించడం లేదని అంటున్నారు.

# పాలకులు కళ్లు తెరవాలే

**కాటారం సబ్ డివిజన్ కు 500 కోట్ల నిధులు తీసుకురావాలే**

**సమగ్ర అభివృద్ధి జరగాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**



కాటారం, నవంబర్ 16, ప్రభాతవార్త

60 ఏళ్లుగా కాటారం సబ్ డివిజన్ రోజురోజుకి వెనుకబాటుతనానికి గురవుతున్నదని, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన కాటారంలో మాత్రం గుడిసెలు గుడిసెలుగా మాత్రమే ఉన్నాయి అని, పాలకుల జీవనశైలి మారుతుంది కానీ వారిని గెలిపించిన ప్రజల బ్రతుకులు మాత్రం దారిద్ర రేఖకు దగ్గర అవుతున్నాయని, సబ్ డివిజన్ కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని మొదలుకొని గ్రామీణ స్థాయి సామాన్యుని వరకు అసమానతలు అవమానాలతోనే జీవితాలు కొనసాగుతున్నాయని శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు.అందుకోసమే సబ్ డివిజన్ లోని ఐదు మండలాల ప్రజల్లో ఆర్థిక సామాజిక రాజకీయ పురోగతిని సాధించాలంటే కాటారం సబ్ డివిజన్ కి 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించి, వంద పడకల ఆసుపత్రి, మినీ స్టేడియం, డిజిటల్ లైబ్రరీస్, అంబేద్కర్ విజ్ఞాన కేంద్రము, పరిశ్రమలు, నేషనల్ హైవే మొదలుకొని గ్రామీణ స్థాయి వరకు రోడ్ల పునరుద్ధరణ, ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు చేసి కాటారం సబ్ డివిజన్ అభివృద్ధి చేయాల్సిన బాధ్యత పాలకుల మీద ఉన్నదని, తక్షణమే పాలకులు కాటారం మీద సవితి తల్లి ప్రేమ చూపకుండా సబ్ డివిజన్ సమగ్ర అభివృద్ధికై నిధులను తీసుకురావాలని, అదేవిధంగా మంత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని హాస్పిటల్ కి తరలించి మానవతా దృక్పథాన్ని కనపరిచారనీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. అధికారులు త్వరతగతిన స్పందించి రోడ్ల పునరుద్ధరణ చేసి, సామాన్యుల ప్రాణాలు కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎందుకంటే మంత్రిగ యాక్సిడెంట్ జరిగిన ప్రతిసారి రాలేరు కాబట్టి అధికారులు మంత్రికి సాయం చేసే విధంగా రోడ్ల పునరుద్ధరణ కార్యక్రమాన్ని తీసుకొని సామాన్యుల ప్రాణాలను కాపాడే విధంగా చర్యలు తీసుకోకపోతే అధికారుల మీద పాలకుల మీద పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. త్వరలోనే ప్రతిపక్ష పార్టీలను, ప్రజాసంఘాల నాయకులను కలిసి భవిష్యత్తు కార్యాచరణని ప్రకటిస్తామని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు పంతకాని సదవలి, నాయకులు కోర్స్ రాజశేఖర్, గుమ్మడి తిరుపతి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

త్రిపురారం, నవంబర్ 16. ప్రభాతవార్త:
రైతుల సంక్షేమమే ప్రభుత్వ చేయమని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూ రు జయ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాగడప, చెన్నాయి పాలెం గ్రామాలలో త్రిపురారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ అంకతి సత్యం, వైస్ చైర్మన్ బు సిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని రైతులు నాణ్యమైన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందడంతో పాటు బోనస్ పొందేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు పెట్టుబడి సాయం( రైతు భరోసా)తో పాటు, రాయితీపై వ్యవసాయ యాంత్రికరణ





పనిముట్ల పంపిణీ తదితరులను ప్రభుత్వం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించి రైతులు నాణ్యమైన, మేలైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి నిర్వాహకులకు సహకరించాలన్నారు. కేంద్రాల నిర్వహణలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించి రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి దానా వత్ భాస్కర్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, నరేందర్, మైలారు శెట్టి సైదయ్య, బొల్లం వెంకటేశ్వర్లు, కొసిరెడ్డి నరేష్, పద్మ, సహకార జూనియర్ ఇన్స్పెక్టర్ సిహెచ్ జ్యోతి, సీఈఓ కొరివి నర్సయ్య, ఏ ఈ ఓ లు నాగరాజు, షమి, సిబ్బంది నాంపల్లి సైదులు తదితరులున్నారు. మాజీ ఎంపీపీ కుటుంబానికి పరామర్శ. త్రిపురారం మండల మాజీ ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డిల ప్రథమ పుత్రుడు అనుముల వెంకటరమణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు అన్ని విధాల తమ సహకారం అందిస్తామన్నారు.

# సాగర్ ఆస్పత్రిలో పిల్లలను పరామర్శించిన ఐద్వా

హాలియా (నాగార్జునసాగర్) : ప్రభాతవార్త నవంబర్ 16
నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది వేసిన ఇంజక్షన్లు వికటించి అస్వస్థలకు గురై చికిత్స పొందుతున్న చిన్నారులను ఆదివారం నాడు నల్లగొండ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి ఆధ్వర్యంలో సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వాచిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి డాక్టర్లతో చికిత్స పొందుతున్న పిల్లల ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐద్వా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి మాట్లాడుతూ 17 మంది పిల్లలకు ఇంజక్షన్లు వికటించిన విషయంలో సిబ్బంది నిర్లక్ష్యమే కారణం అని పిల్లల తల్లిదండ్రులు తమతో చెప్పారు అన్నారు. ఏదేమైనాప్పటికీ వైద్యులు, వైద్య సిబ్బంది వెంటనే స్పందించి ట్రీట్మెంట్ అందించడంలో పిల్లలు ప్రాణాపాయం నుండి బయటపడ్డారని దాంతో ఊపిరి పీల్చుకున్నామని వారు చెప్పారన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కారంపూడి ధనలక్ష్మి మ.మల్లెపల్లి మండల కార్యదర్శి తంగిరాల సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన ఆర్ పి ఐ జాతీయ అధ్యక్షులు అంబేద్కర్ మనవడు

హాలియా (నాగార్జునసాగర్), ప్రభాతవార్త నవంబర్,16
నాగార్జునసాగర్ బుద్ధవనాన్ని ఆదివారము రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు, డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ మనుమడు భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్ సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా లోని నాగార్జునసాగర్ విజయపురి సౌత్ లో మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ లోని తెలంగాణ టూరిజం గెస్ట్ హౌస్ లో బస చేశారు. సాగర్ సందర్శనలో భాగంగా బుద్ధవనంలో బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి వందనం ఘటించిన అనంతరం బుద్ధ వనములోని బుద్ధ చరితవనం, జాతకవనం, స్థూపవనం, ధ్యానవనం, మహాస్థూపాలను సందర్శించారు. బుద్ధ వనంలోని సమావేశ మందిరంలో బుద్ధ వనం





విశేషాలను తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించిన అనంతరం మహా స్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ విగ్రహం వద్ద బుద్ధ జ్యోతిని వెలిగించారు. వీరికి బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధ వనం కండువాళ్ళతో సన్మానం చేసి మెమెంటోలు, బ్రోచర్లను బహూకరించారు. బుద్ధవనం లోని శిల్పాల శైలిని, బుద్ధవనం విశేషాలను వారికి వారు వివరించారు. ఈ సందర్భంగా భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో బుద్ధవనాన్ని మహా అద్భుతంగా నిర్మించారని కొనియాడారు. బుద్ధవనం బౌద్ధ భిక్షువులకు, బౌద్ధ అభిమానులకు ఎంతో పవిత్రమైన ప్రదేశం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బుద్ధ వనాన్ని పూర్తిస్థాయిలో మరింతగా వేగంగా అభివృద్ధి చేయాలని అన్నారు. వీరితోపాటు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు దేవి ప్రసాద్, కెప్టెన్ ప్రవీణ్ నికాడే, మేజర్ చంద్రకాంత్, లక్ష్మయ్య, సమతా ప్రసాద్ తదితరులు ఉన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రంధాలయ చైర్మన్

మహదేవపూర్, నవంబర్ 16, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రంలోని గంగపుత్ర వీధిలో సెతారాశి సుధారాణి రాజబాబు ప్రథమ పుత్రిక స్పందన శ్రీనివాస్ వివాహానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్యాట్ల అశోక్, ఆర్.ఎం.పి సంఘం మండల అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

కాటారం, నవంబర్ 16, ప్రభాతవార్త
కాటారం మండలం మద్దుల పల్లి ఎల్ జీ గార్డెన్ లో చీర్ల తిరుపతి రెడ్డి పుత్రుడు రాజశేఖర్ రెడ్డి - శ్రీజ రెడ్డి వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జక్కు రాకేష్, రామిళ్ళ కిరణ్, తోట జనార్దన్, ఊర వెంకటేశ్వరరావు, పంతకాని సడవలి, బుర్ర లక్ష్మణ్, జక్కు శ్రావణ్, మంతెన చిరంజీవి, బాలరాజు, ఉప్పు సంతోష్, గాజుల విక్రం, కామీడీ ప్రమోద్, దుర్గారావు, అజ్మీర దేవా తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో వృద్ధుల భవన నిర్మాణం చేయడం సరికాదు

చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త
చెన్నారావుపేటలోని సిద్దేశ్వరాలయంలో వృద్ధుల సంక్షేమ సంఘం భవనం నిర్మాణం చేయడం సరికాదని బిఆర్ఎస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ సిద్దేశ్వరాలయంలో వృద్ధుల సంక్షేమ సంఘం కోసం భవన నిర్మాణం చేస్తే అడ్డుకొని తీరుతామన్నారు. ఆలయ నిర్మాణంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు అన్నారు. ప్రభుత్వ భూమిలో ప్రజల అనుమతి లేకుండా గ్రామసభ ఏర్పాటు చేయకుండా సంక్షేమ సంఘం ను ఎలా నిర్మిస్తారని అన్నారు. వృద్ధుల సంక్షేమ సంఘం కాకుండా సిద్దేశ్వర ఆలయంలో కల్యాణ మండపాన్ని నిర్మిస్తే బాగుంటుందన్నారు. మండలంలోని పేరుగాంచిన ఈ ఆలయానికి ఎంతో మంది భక్తులు వస్తున్నారన్నారు. వారి సౌకర్యార్థం ఉండాల్సిన ఆలయంలో ఎలాంటి అనుమతి లేని భవనాలు నిర్మించకూడదన్నారు. కాగా వృద్ధుల సంక్షేమ సంఘానికి తాము వ్యతిరేకం కాదని ఇదే భవనాన్ని మరోచోట నిర్మించడం మంచిదన్నారు.

# ఆధ్యాత్మిక జీవనానికి భగవద్గీత బోధనలు ఎంతో మేలు

దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త
భగవద్గీత బోధనలు ప్రపంచ మానవాళి ఆధ్యాత్మిక జీవనానికి ఎంతో మేలు చేస్తాయని త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు కృష్ణవేణి అన్నారు. ఆదివారం గిర్ని బావి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుంది., ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నామని అని , మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజించ బడి ఉన్నాడని జీవాత్మ, ఆత్మ, పరమాత్మ ల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు,



# కోటయ్య గూడెం మాదన్న చెరువును పరిశీలించిన :ఎమ్మెల్యే కోమటిరెడ్డి

### ఎస్ఎల్బీసీ కెనాల్ నుండి లిఫ్ట్ ద్వారా మాదన్న చెరువుని నింపాలని ఎమ్మెల్యే కు గ్రామస్తులు విజ్ఞప్తి

*చండూరు రూరల్ ,16 నవంబర్, ప్రభాత వార్త:*



చండూరు మండలంలో గల పడమటి తాళ్ల, కోటయ్య గూడెం గ్రామం లోని మాదన్న చెరువును ఆదివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోటయ్య గూడెం గ్రామ ప్రజలు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఎమ్మార్పీ నుండి ఉదయ సముద్రం వరకు వచ్చే ఎస్ ఎల్ బి సి కెనాల్ పై కురంపల్లి వద్ద మోటార్ ని ఏర్పాటు చేసి నీటిని లిఫ్ట్ చేసినట్లయితే మాదన్న చెరువును నింపవచ్చని, ఈ చెరువు నిండితే ఉడతల పల్లి చెరువుతోపాటు కస్తాల గ్రామానికి చెందిన భూములు మొత్తం సస్యశ్యామలగా మారుతాయని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కి వివరించారు. గతంలో జి ఎడవెల్లి గ్రామం నుండి చండూరు పట్టణానికి త్రాగునీటిని అందించడానికి ఏర్పాటుచేసిన పైపులైను వృధాగా ఉన్నదని , కురంపల్లి వద్ద ఒక మోటార్ ను ఏర్పాటు చేసి ఆ పైప్ లైన్ కి కనెక్షన్ చేసినట్లయితే చాలా తక్కువ ఖర్చుతో మాదన్న గూడెం చెరువును నింపే అవకాశాలు ఉన్నాయని ఈ విషయాలను పరిశీలించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా మాదన్న చెరువు పై దృష్టి సారిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, మండల పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం, మాజీ సర్పంచ్ మేకల వెంకన్న, బుషిపాక శంకర్, కోటయ్య గూడెం గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# మున్నూరు కాపులంతా ఐక్యతగా ఉండాలి

### మున్నూరు కాపుల వన సమారాధనలో శెట్టి

*ఖమ్మం అర్బన్,నవంబర్ 16(ప్రభాత వార్త)*

ఏన్కూర్ మున్నూరు కాపులంతా ఐక్యంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు అన్నారు. ఆదివారం ఏన్కూర్ లో మున్నూరు కాపు వన సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శెట్టి రంగారావు,సీనియర్ మున్నూరు కాపు నాయకులు కనకం జనార్ధన్ పాల్గొని మాట్లాడుతూ... చాలా ఉత్సాహపూరిత వాతావరణంలో మున్నూరు కాపులంత ఏకమయ్యి ఐక్యతతో స్నేహ భావంతో మెలగడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ఏన్కూర్ మండలం అధ్యక్షులు కొవ్వూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కాసిన్ని శ్రీనివాస రావు, ఆవుల నర్సయ్య, తోట రామచంద్రయ్య, పిన్ని వెంకట నారాయణ, పేలప్రోలు వరశంకర ప్రసాద్, ముదిగొండ నరసింహారావు, సైదులు, పాశం నరసింహారావు మరియు మున్నూరు కాపు సోదరులు పాల్గొన్నారు.



# అంతర్గత రోడ్ల నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు కృషి

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు

### కాటారంలో అంతర్గత సీసీ రోడ్ల పనులు ప్రారంభం

*కాటారం, నవంబర్ 16, ప్రభాతవార్త*



కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పలగూడెంలో సీఆర్ఆర్ నిధుల ద్వారా 10 లక్షలతో సీసీ రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయం చైర్మన్ కోట రాజబాపు మాట్లాడుతూ.. నిధులను కేటాయించినందుకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి ధన్యవాదములు తెలియజేశారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలో అంతర్గత రోడ్లు పూర్తి చేసేందుకు మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాటారం ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య, వైస్ చైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరి, చీమల రాజు, జాడి రమేష్, ఆత్మకూరి కుమార్ యాదవ్, బొడ్డు రాజశేఖర్, డోంగిరి రవి, డోంగిరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న విజయశ్రీ సయ్యద్ రజాలి

*నవంబర్16 కాజీపేట్ మండల్ (ప్రభాత వార్త)*

63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ వడ్డెర కాలనీలో ఇంద్రమ్మ ఇంటికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తున్న స్థానిక 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రతి పేదవానికి ఇంద్రమ్మ ఇల్లు అనే వాగ్దానం చేసినట్టుగా ప్రతి ఒక్కరూ సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఆకర్షితులయ్యారు, అడగంగానే ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేస్తున్న స్థానిక శాసనసభలు, నాయిని.రాజేందర్ రెడ్డి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రాంతి భరత్,నదునూరి.కుమార్ స్వామి,రాంసింగ్ ముల్కల.రాజు తదితరులు పాల్గొన్నారు

## నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలు మూసివేయాలి

*నవంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ ;*

నగరంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా పేద విద్యార్థుల దగ్గర్నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ ఎల్కేజీ యూకేజీకి లక్ష రూపాయల ఫీజులను వసూలు చేస్తు నడుపుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను మూసివేయాలి అని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. జిల్లా కలెక్టర్ డీఈఓ వెంటనే స్పందించాలి,లేదంటే ఎస్ఎఫ్ఐవిద్యా సంస్థల ముందు ఆందోళన చేపడతాం తెలియ జేశారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యా సంస్థలకు కొన్నిటికి గ్రౌండ్ లేదు, షిఫ్టింగ్ పర్మిషన్ లేదు, ఫైర్ సేఫ్టీ లేదు, ఫిట్నెస్ బస్సు లు లేవు, సరైన ఫ్యాకల్టీ లేదు, కానీ ఫీజుల పేరుతో పేద విద్యార్థుల దగ్గర నుండి లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యా సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.




## ప్రజా ప్రభుత్వంలో నెరవేరిన సొంత ఇంటి కల ... ఇందిరమ్మ గృహం ప్రవేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

*చండూరు రూరల్, 16 నవంబర్, ప్రభాతవార్త:*



చండూరు మండలం లో గల తాస్కాని గూడెం గ్రామంలో ఆదివారం నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. తాస్కానికి గూడెం గ్రామానికి చెందిన షేక్ లతీఫ్ మున్నాబి దంపతులకు ఇందిరమ్మ పథకంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పాటు తన సొంత డబ్బులు కొన్ని సమకూర్చుకొని ఇంటిని పూర్తి చేసుకున్నారు. నియోజకవర్గంలోనే మొట్టమొదట ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న షేక్ లతీఫ్ ఇంటికెళ్లి ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, తాస్కాని గూడెం గ్రామ మాజీ సర్పంచ్ అబ్బనబోయిన లింగయ్య యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధం..

*చండూరు రూరల్16 నవంబర్ ప్రభాతవార్త :*



షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన చండూరు మండలంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం చండూరు మండలంలోగల చామలపల్లి గ్రామానికి చెందిన కంచరకుంట్ల కృష్ణయ్య ,కౌసల్య దంపతుల పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధం అయినట్లు తెలిపారు. వారికి ఇటీవ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం తో ఇల్లు నిర్మాణం కొరకు అప్పుగా తెచ్చుక్కున్న 1 లక్ష 50 వేల రూపాయల తో పాటు , వాళ్ళు పత్తి కూలి పని చేసి సంపాదించిన 8000 రూపాయలు , బంగారు ఆభరణాలు వంట పాత్రలు ,బియ్యం బట్టలు, ఇంట్లో అన్ని సామాన్లు పూర్తిగా కాలిపోయాయని బాధితులు తెలిపారు. తమకు ఒక ఎకరం భూమి మాత్రమే ఉన్నదనీ ,కూలి నాలి చేసుకుని బ్రతికే కుటుంబానికి ఈ పరిస్థితి రావడం తో కన్నీరు పెట్టుకున్నారు. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థినీలు క్రీడారంగంలో రాణించాలి

*నల్లబెల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త*

విద్యార్థినీలు చదువులతో పాటు క్రీడారంగంలో రాణించాలని ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత అన్నారు. ఆదివారం నల్లబెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మాయిలను ఒలంపిక్స్ వైపు మళ్లించాలనే ఉద్దేశంతో అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చేపట్టిన కేలో ఇండియా అస్మిత అథ్లెటిక్స్ లీగ్ టాలెంట్ జిల్లాస్థాయి పోటీలలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శంకరయ్య నేతృత్వంలో త్రయత్లాన్ గర్ల్స్ అండర్ 14 విభాగంలో నల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పాల్గొన్న హారిక (బంగారు పతకం), మహాలక్ష్మి ్మ (వెండి పతకం), అక్షి త (కాంస్య పతకం) వరుసగా ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానాలను కైవసం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు, ఉపాధ్యాయులు గిన్నారపు బుచ్చన్న అభినందించారు.

## వైభవంగా మహా కలశ స్థాపన మహోత్సవం

### అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన కట్టంగూర్



**కట్టంగూర్, నవంబర్ 16, ప్రభాతవార్త,** మండల కేంద్రంలోని శ్రీసాయి మణికంఠ ఆలయంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి మండల పూజా మహోత్సవ ఆరంభం సందర్భంగా ఆదివారం మహా కలశ స్థాపన పూజా కార్యక్రమాలు వందలాదిమంది అయ్యప్ప మాలధారులు భక్తుల నామస్మరణల మధ్య వైభవంగా జరిగింది. ప్రఖ్యాత ధర్మశాస్త్ర ఆలయమైన శబరిమల అయ్యప్ప స్వామి ఆలయ సాంప్రదాయం అనుసరిస్తూ ప్రతిఏటా ఆలయంలో నవంబర్ 16 నుండి మండల పూజా మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభించి 41 రోజులపాటు నిత్య కలశ పూజలు, అభిషేకాలు



నిర్వహిస్తారు. మహా కలశ స్థాపన మహోత్సవం ఆరంభం సందర్భంగా తెల్లవారుజామున శ్రీ మహాగణపతి హోమం తో పూజలకు అంకురార్పణ చేశారు. అనంతరం 18 కళాశాల పూజ నిర్వహించి అయ్యప్ప మాలధారులు కలశాలను అత్యంత పవిత్రంగా భావించి తలపై పెట్టుకుని ఆలయం చుట్టూ అయ్యప్ప నామస్మరణలు భజనలతో ప్రదక్షిణలు చేశారు. అనంతరం మూల విరాట్టు కు కలశాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది అయ్యప్ప మాలదారులతోపాటు వారి సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజారి శ్రీ కొటారు సత్యనారాయణశర్మ, రాముడుగు అశ్విన్ కార్తీక్ శర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జె ల్లా ముత్తిలింగయ్య అంజమ్మ దంపతులు, ఆలయ గురు స్వామి పూల స్వామి, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గాదగోని వెంకన్న గురుస్వామి, కోశాధికారి గుడిపాటి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ రెండో దశకు బియన్ రెడ్డి పేరుతో నామకరణ చేయాలి

**-సూర్యాపేట జిల్లాను బి ఎన్ రెడ్డి జిల్లాగా మార్చాలి**

**-ఏఐకెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు**



**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆదర్శలను త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించాలని ఈ క్రమంలో సూర్యాపేట జిల్లాను బి యన్ రెడ్డి జిల్లాగా మార్చి ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు ఆయన పేరుతో నామకరణం చేయాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు డిమాండ్ చేశారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో యూపీఎన్ఎం జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే రాష్ట్ర ధర్నా ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు మాట్లాడుతూ నైజాం రజాకార్ల దోపిడి పీడనలతో అణిచివేయబడి ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసేందుకు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో ఎంతో పోరాటపటిమతో గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి లక్షలాది ఎకరాలను పేదలకు పంచి సర్వం త్యాగం చేసిన త్యాగధనులను వారి ఆదర్శాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన గురు తరమైన బాధ్యత పాలకులపై ఉందని కానీ అది విస్మరించి చరిత్రలో ఎలాంటి గుర్తింపు లేని త్యాగాలు లేని వ్యక్తులను స్మరించే విధంగా చేస్తున్నారని ఇంతకంటే ఘోరం మరొకటి ఉండదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే విధంగా పాఠ్యాంశంలో చేర్చి స్మృతి చిహ్నాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో తెలంగాణ విముక్తి చేసిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువ నిర్మించాలని తద్వారా ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లా వాసులకు సాగు త్రాగు నీటిని అందించాలని ఎంతో పోరాడి అప్పటి పాలకులపై ఒత్తిడి తెచ్చి సాధించిన అమరజీవి కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి పేరును ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు నామకరణం చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా తక్షణమే నామకరణం చేయాలని అలాగే ట్యాంకుబండుపై బి.యన్.రెడ్డి కాంస్య విగ్రహాన్ని, స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా ఈనెల 19న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూపీఎన్ఎం, ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శులు కన్నం వెంకన్న వంగల రాగసుధా ఏఐసిటియు జిల్లా కోశాధికారి మహమ్మద్ మసూక్ రైతు వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు కలకోట్ల యాదగిరి దామ సాంబయ్య కొల్లేటి సీతారాములు మహమ్మద్ అలీ సాబ్ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాదళ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ నాయకులు

**దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త**



మండలంలోని మల్లంపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆదివారం సేవాదళ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రారంభించారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వెండి సక్కుబాయి తన కళ్ళు ఆపరేషన్ చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించి, కాంగ్రెస్ సేవాదళ్ కార్యక్రమంలో భాగంగా ఆమెకు 10000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం చుక్క రమేష్ మాట్లాడుతూ గౌరవ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం సేవాదళ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, కష్టకాలంలో ఉన్న మండలంలోని ప్రతి కార్యకర్తకు సహాయం అందించే దిశగా ఈ సేవాదళ్ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని, ఈ సేవాదళ్ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏఎంసీ డైరెక్టర్ హింగే రామరావు, మాజీ ఎంపీపీ బూరుగు రవీందర్, యూత్ మండల అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్, బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ, మండల సీనియర్ నాయకులు గన్న ప్రమోద్, దారావత్ రాజు, యారా నర్సిరెడ్డి, మట్ట స్వామి యాదవ్, బండారి ప్రకాష్, ఆకేలి ప్రవీణ్, శంకేసి రమేష్, కానుగుల కుమార స్వామి, కోట నరేష్, కుక్కమూడి రాజు, పొన్నాల మైపాల్, ఇజ్జగిరి నరేష్, మండల కార్యదర్శి జంగిలి రవి, గ్రామ శాఖ అధ్యక్షులు మహ్మద్ సర్వర్, అల్లాపురం ప్రదీప్, ఇట్టబోయిన ఐలయ్య, ఎన్ఆర్ఐ యశ్వంత్ లు పాల్గొన్నారు.






## సిపిఐ ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలి

**చిట్యాల, నవంబర్ 16, ప్రభాతవార్త,**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం పట్టణంలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని లోడింగ్ శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం చిట్యాల మండల కేంద్రంలో ఎస్కే షరీఫ్ అధ్యక్షతన జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాట చేసే పార్టీ అని అన్నారు. ఖమ్మం బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోడిగె సైదులు, మండల కార్యదర్శి ఎండి అక్బర్, సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, నాయకులు గుండాల సత్తయ్య, దేశబోని బాలరాజు, కడగంచి రామలింగయ్య, బాల్ రెడ్డి, బొలుగూరి లింగయ్య, దేవేందర్, అంజయ్య ఉన్నారు.

## వయోవృద్ధుల అవసరాలను గుర్తించాలి

**చిట్యాల, నవంబర్ 16, ప్రభాతవార్త,**



ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని చిట్యాల మండలం లో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సమావేశం స్థానిక మున్సిపాలిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి హాజరై మాట్లాడుతూ సమాజంలో 11 శాతం ఉన్నటువంటి సీనియర్ సిటిజన్స్ ప్రభుత్వాలు వీరికి పెన్షన్తో పాటు వారి యొక్క ఇబ్బందు లను వారి యొక్క అవసరాలు గుర్తిస్తూ తిరిగి ఎంతో ప్రాముఖ్యత నివాసం ఉందని వీరి కోసం తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం 2007 ని సమర్థంగా అమలు చేయాల్సిన అవసరం ఉన్నదని ఈ యొక్క చట్టం ద్వారా ప్రజలు చైతన్యవంతమై తల్లిదండ్రుల యొక్క బాధ్యత వారి పిల్లలదేనని వారి పట్ల ప్రేమ అనురాగంతో మెలిగినప్పుడు సమాజంలో వీరి పట్ల సానుభూతితో మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ సంఘ నాయకులు పామనగుండ్ల ము, ముత్తిలింగం, జిల్లా సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాత్రల ప్రత్యేక బస్సును ప్రారంభించిన డిపో మేనేజర్

**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త** వివిధ దేవస్థాన యాత్రలకు వెళ్లే ప్రత్యేక బస్సును డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి శనివారం రాత్రి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో టూర్ ప్యాకేజీ లో భాగంగా నర్సంపేట నుండి 36సీట్లు గల సూపర్ లగ్జరి బస్సు ద్వారక తిరుమల, పిఠాపురం, అన్నవరం, సింహాచలం, విశాఖపట్నం ఆర్కె బీచ్, అంతర్వేది, యానాం చూసుకుని మంగళవారం రోజున రాత్రి 09గంటలవరకు నర్సంపేట చేరుకుంటుందని డిపో మేనేజర్ తెలియజేసారు. టూర్ కి వెళ్లే భక్తులందరికి పలు సూచనలు చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.

# వసతి గృహాల్లో వణుకుతున్న విద్యార్థులు పట్టించుకోని ప్రభుత్వం

### పేద విద్యార్థులుగా పుట్టడం పాపమా ? ప్రభుత్వ నిరక్ష్యమ్లా?

### ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్

**నల్గొండ .ప్రభాతవార్త నవంబర్ 16.** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ .జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్ర రూపం దాల్చడంతో నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల విద్యార్థినిలు సరైన సొంత భవనాలు లేక హాస్టల్ విద్యార్థులు గురుకుల విద్యార్థులు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులను ఉండే రూములకు తలుపులు లేక కిటికీలు లేక వసతి పొందుతున్న విద్యార్థులు అనేకవస్థలు పడుతూ తీవ్రమైన చలికి వనికి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. తక్షణమే నల్గొండ జిల్లా కలెక్టర్ ప్రభుత్వంతో మాట్లాడి ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉండే విద్యార్థులకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు చలికిద పట్టుకునే దుప్పట్లను రగ్గులు మరియు విద్యార్థులకు ఉన్ని స్వెటర్లు అందించే విధంగా ప్రభుత్వం తో లేదంటే జిల్లా కలెక్టర్ స్పెషల్ గ్రాంట్ తో గాని పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులను తీవ్రమైన చలి నుండి కాపాడాలని విద్యార్థుల తరఫున కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తున్నాం. విద్యార్థులు వసతి గృహాల్లో, గురుకులాల్లో,




కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులు ఉదయం పూట చన్నీటిస్నానాలు చేయడం ద్వారా జలుబు దగ్గ జ్వరం బారానా విద్యార్థుల హాస్పిటల్ పాలవుతున్నారని అన్ని వసతి గృహాలు మరియు గురుకులాలు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థుల కువేడి నీటిని ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా పేద మధ్యతరగతి విద్యార్థులందరికీ గత ప్రభుత్వ మాదిరిగా రగ్గులను స్వెటర్లను అందించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలోనల్లగొండ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్,సహాయ కార్యదర్శి కరెం రవి, చేగువేరా, హర్షవర్ధన్, నవీన్, జాన్సన్ , నవదీప్ తదితరులు పాల్గొన్నారు

# కుటుంబ విలువలే సమాజానికి ఆధారం

### మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

### "చేతిలో చెయ్యేసి" పెళ్లి కథల ఆవిష్కరణ సభ



**నల్గొండ టౌన్ నవంబర్ 16, ప్రభాతవార్త:** సమాజానికి మూలం కుటుంబమే అని, కుటుంబం నెలకొల్పిన విలువలే సమాజాన్ని నడిపిస్తాయని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని యూటీఫ్ భవన్లో జరిగిన చేతిలో చెయ్యేసి కథల సంకలనం ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రంథాన్ని ఆవిష్కరించారు. సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ కుమారుడు నిఖిల్ వివాహం సందర్భంగా వెలువరించిన చేతిలో చెయ్యేసి కథల సంకలనం ఆవిష్కరణ సభకు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. పెరుమాళ్ళ ఆనంద్ ఒక సామాజిక బాధ్యత ఉన్న సాహిత్య కారుడు కనుక తన కుటుంబ ఉత్సవాలను సైతం సాహిత్య ఉత్సవాలుగా మార్చుతున్నారని అభినందించారు. ప్రముఖ కథా రచయిత మేరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యంలో నల్లగొండ కథకు పుట్టినిల్లుగా నిలిచిందని, ఇప్పుడు నల్లగొండ నుండి వినూత్నంగా పెళ్లి నేపథ్యంగా కథలు రావడం శుభ పరిణామమని అన్నారు. మునాసు వెంకట్ మాట్లాడుతూ నల్లగొండ కథా ప్రక్రియలో పునర్వైభవం సాధిస్తుంది అన డానికి చేతిలో చెయ్యేసి కథా సంకలనం ఒక నిదర్శనం అన్నారు. ఈ సంకలనాన్ని సృజన సాహితీ కార్యదర్శి సాగర్ల సత్తయ్య దంపతులకు అంకితం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోమలి కళా సమితి అధ్యక్షులు బక్క పిచ్చయ్య, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, కవయిత్రి నాగిరెడ్డి అరుణ జ్యోతి, పుస్తక సమీక్షకులుగా ఎంజియూ అధ్యాపకు రాలు సి అనిత కుమారి, డాక్టర్ పొట్ట బత్తుల రామకృష్ణ, బండారు శంకర్, పుస్తక సంపాదకులు శీలం భద్రయ్య షీలా అవిలేను, డాక్టర్ పగడాల నాగేందర్, బైరెడ్డి కృష్ణారెడ్డి, పెందోట సోము, మాదగాని శంకరయ్య, పగిడిపాటి నరసింహ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ పీజీ విద్యార్థులు పాల్గొన్నారు

# కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి పుస్తక ఆవిష్కరణ సభ పోస్టర్

### సిపిఐ( ఎం. ఎల్) న్యూ డెమోక్రసీ నకిరేకల్ డివిజన్ కార్యదర్శి

### అంబటి చిరంజీవి

**నకిరేకల్. ప్రభాతవార్త. నవంబర్ 16** నకిరేకల్ పట్టణ కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద సిపిఐ( ఎం .ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం సీపీ రెడ్డి సభ పోస్టలను ఆవిష్కరించారు.భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట రూపకర్త కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా సీపీ రెడ్డి రాసిన కొన్ని ముఖ్యమైన రచనలను పుస్తకంగా ముద్రించి నవంబర్ 19న సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్ లో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో సీపీ రెడ్డి 41వ వర్ధంతి పుస్తకం (తెలుసుఇంగ్లీష్) ఆవిష్కరణ సభ నిర్వహిస్తున్నదని, ఈసభ కు సీపీ రెడ్డి అభిమానులు, విప్లవ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ (యంయల్) న్యూడెమోక్రసీ నకిరేకల్ డివిజన్ కార్యదర్శి అంబటిచిరంజీవి పులుపు నిచ్చారు. . ఈసందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ..చంద్ర పుల్లారెడ్డి భారత స్వాతంత్రోద్యమ కాలంలో వలస రాజ్య పాలనకు వ్యతిరేకంగా విద్యార్థులను పోరాటాలవైపు కదిలించాడు . దేశం సంపూర్ణ స్వతంత్ర్యం సాదించాలంటే స్వాతంత్రోద్యమానికి కమ్యూనిస్ట్ పార్టీ నేతృత్వం వహించాలని భావించి ఉన్నత చదువును వదులుకొని ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నాడని అన్నారు. 1952లో నందికొట్కూరు శాసనసభ్యులు గా ఎన్నికై అనేక అనేక పోరాటాలు నిర్మించాడని పార్టీ పిలుపుమేరకు పదవికి రాజీనామా చేసి భారత విప్లవోద్యమానికి నాయకత్వం వహించాడు. సీపీఐ, సీపీఎం పార్టీలు అనుసరించిన మితవాద రివిజనిస్ట్ సిద్ధాంతాన్ని ఎండగట్టి విప్లవకారులు భారత విప్లవోద్యమ నిర్మానానికి పూనుకున్నారని అన్నారు. నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రతిఘటన పోరాటాలను నిర్మించాడని కొనియాడారు. భారత దేశంలో నూతన ప్రజాస్వామిక విజయవంతం చేయడానికి, పురోగమింప చేయడానికి చంద్ర పుల్లారెడ్డి తన జీవితకాలామంత పని చేశాడు. సీపీ రెడ్డి ద్వారా విప్లవ సైద్ధాంతిక అవగాహనను, ఆయన సహసోపేతమైన ఆచరణను మనం నేర్చుకోవాలని అన్నారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా ఆయన రాసిన ముఖ్యమైన రచనలను సీపీఐ (యం యల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ తెలుగు, ఇంగ్లీష్ అనువాదాలతో పుస్తకాలు తీసుకొస్తుందని, ఈ పుస్తక ఆవిష్కరణ సభను ఈనెల 19న హైదరాబాద్ లోని సుదరయ్య విజ్ఞాన కేంద్రం నిర్వహించడం జరుగుతుందని విప్లవ శ్రేణులు, సీపీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కోశాధికారి గజ్జి రవి, పి. వై.ఎల్ జిల్లా అధ్యక్షులు మామిదోజు వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ నాయకులు పుట్ట సత్యం, ఐ యఫ్ టీ యూ నాయకులు మామిడి ఎల్లయ్య,బి.యం.ఎస్ కన్వీనర్ చెడిపల్లి కాశీరాం, బీసీపీ జిల్లా నాయకులు బొల్లికొండ లింగయ్య, గుత్తావెంకటరెడ్డి, గిరి వెంకన్న, మరయ్య, రాములు,తదితరులు పాల్గొన్నారు






# జాతీయ మెగా లోక్ అదాలత్ లో 6362 కేసుల పరిష్కారం

### రాజీ మార్గమే రాజ మార్గం

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ టౌన్ నవంబర్ 16, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో నమోదైయిన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న ఐపిసి కేసులు 548, డ్రంక్ అండ్ డ్రైవ్ !! మోటార్ వెహికల్ యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 2515, ఈ పెట్టి కేసులు 3254, సైబర్ క్రైమ్ 45 కేసులలో మొత్తం రూ. 8,84,642 రూపాయలు బాధితులకు అందజేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ వెల్లడించారు. జాతీయ లోక్ అదాలత్ లో వివిధ రాజీ పడదగిన కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా షెడ్యూల్ ప్రకారం, రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి ఈరోజు నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ లో 6362 కేసులు పరిష్కరించడం జరిగిందని,అలాగే సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి పోగొట్టుకున్న 45 కేసులలో రూ. 8,84,642 రూపాయలు బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# ముదిరాజ్ హక్కుల సాధన కోసం పోరాటం చేయాలి

### పోచంపల్లి లో ముదిరాజ్ గోడ పత్రికలు ఆవిష్కరణ

### 21 ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం విజయవంతం చేయండి

**గుర్రంపోడు,( పెద్ద అడిశర్లపల్లి)16 నవంబర్ ప్రభాతవార్త:** మండల అధ్యక్షులు జిల్లా బోయిన యాదయ్య ముదిరాజ్ఈ 21 ప్రపంచం మత్స్య కారుల దినోత్సవన్ని ముదిరాజులందరు ప్రతి గ్రామంలో జెండా ఎగరవేసి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు జిల్లా బోయిన యాదయ్య ముదిరాజ్ పిలుపు నిచ్చారు, ఆదివారం నాడు పోచంపల్లి గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా అధ్యక్షులు వెలుగు రవి ముదిరాజ్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లోని ముదిరాజులందరూ మత్స్యకారుల దినోత్సవాన్ని జరుపుకోవాలని కోరారు, ముదిరాజ్ హక్కుల సాధన కొరకు అందరం కలిసి పోరాటం చేయాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో పోచంపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు బైరు సైదులు,ఉపాధ్యక్షులు గుండెబోయిన లింగయ్య కార్యదర్శి జిల్ల బోయిన యాదయ్య డైరెక్టర్ పూల రవి గుండెబోయిన రవి పూల సత్యనారాయణ గుండెబోయిన సత్తయ్య పూల ఈ దయ గుండెబోయిన కృష్ణయ్య గుండెబోయిన లింగయ్య పూల చంద్రయ్య పూల పరమేష గుండెబోయిన సత్యనారాయణ గుర్రంపోడు కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సంఘ సభ్యులు,పూల వెంకన్న, పూల పెద్ద ఈదయ్య, గుండె బోయిన పెద్ద లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# హడలెత్తిస్తున్న శునకాలు

స్వైర విహారం చేస్తున్న వీధి కుక్కలు
ఏ వీధిలో చూసిన శునకాల గుంపులే
గొర్రెల మందలపై పంజా విసురుతున్న కుక్కల

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు వీధి కుక్కల ప్రబలింపు ఆందోళన కలిగించే స్థాయికి చేరింది. ముఖ్యంగా రాత్రివేళ ఏ వీధిలో చూసినా గుంపులుగా తిరుగుతున్న శునకాల తో ప్రజల్లో భయాందోళనలు పెంచుతోంది. ఏది పిచ్చి కుక్కో ,ఏది అసలు కుక్కో తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో పల్లె ప్రజానీకం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ జీవనం గడపాల్సిన దుస్థితి నెలకొన్నది .వీధికుక్కలు దాడులెప్పుడూ ఎవరి మీద పడతాయో అన్న భయం చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరిలో నెలకొంది.



### గొర్రెల మందలపై పంజా విసురుతున్న శునకాలు.

..ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల, యాదగిరిగుట్ట ,ఆలేరు, మోటకొండూరు, ఆత్మకూరు, మోత్కూరు తదితర మండలాల్లో గొర్రెల మందపై వీధి కుక్కల దాడులు పెరిగాయి. ఒకే రాత్రిలో 100గొర్రెలను చంపేసిన ఘటనలు పలుచోట్ల నమోదు కావడం గొర్రెల కాపరుల ఆగ్రహానికి కారణమవుతోంది. ఇప్పటికే భారీ నష్టాలతో అల్లాడుతున్న గొర్రెల కాపరులు ఇప్పుడు శునకాల బెడదతో జీవాల మందల వద్ద రాత్రింబవళ్ళు నిద్రాహారాలు మాని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన దుస్థితి నెలకొన్నది . కొన్ని మండలాల్లో మిట్ట మధ్యాహ్నం పూట గొర్రెల పాకల్లో వీధి కుక్కలు చొరబడి ముక్కు పచ్చలారని గొర్రెల పిల్లలను కొరికి చంపేసిన సంఘటన సైతం లేకపోలేదు . యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామ శివారులో ఎగ్గిరి సంపత్ కుమార్ కు చెందిన 80 గొర్రెలను వీధి కుక్కలు చంపేసాయి. అలాగే మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో బండ నరసయ్య, బండ వెంకన్న ,బండ సైదులుకు చెందిన సుమారు 100 గొర్రెలను వీధి కుక్కలు కొరికి చంపేసాయి. దీంతో కుటుంబ జీవనోపాధి కోసం పోషించుకుంటున్న గొర్రెల ను వీధి కుక్కలు కొరికి చంపేసిన ప్రభుత్వం నుంచి నయా పైసా పరిహారం అందిన దాఖలాలు లేకపోవడంతో అనేక కుటుంబాలు వీధిన పడ్డ సంఘటనలు లేకపోలేదు . నిత్యం ఏ కుక్కల మంద దాడి చేసి తమ జీవాలను కొరికి చంపుతాయోన్న ఆందోళనల నడమ గొల్ల కురుమలు జీవన కొనసాగిస్తున్నారు. కుక్కల దాడిలో మూగజీవాలు మృత్యువాత పడుతున్నా సంబంధిత అధికారులు నిరక్ష్య ధోరణి పాటిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### పట్టణాల్లో పరిస్థితి మరింత దారుణం..

పట్టణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఉదయం స్కూల్ వెళ్లే పిల్లలు,వాకింగ్‌కు బయలుదేరే మహిళలు, ఉద్యోగాలకు వెళ్లే యువఇలా ఎవరూ శునకాల బెడద నుంచి తప్పించుకోవటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్య లక్షణాలు ఉన్న కుక్కలనూ, గుంపులుగా తిరుగుతున్న వాటినీ పట్టించుకునే పరిస్థితి లేదు. వీధుల్లో పడేసే చెత్త, హోటళ్ల వద్ద వదిలే ఆహార అవశేషాలు శునకాల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల ఆత్మకూరు మండలంలో ఒకరు, అడ్డగూడూరు మండలం గట్టుసింగారం, కోటమర్తి గ్రామంలో కుక్క కాటుకు గురై ఒకరు, ఇద్దరు చనిపోయారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు

### మున్సిపల్, పంచాయతి శాఖలు ఏం చేస్తున్నాయి?.

..వీధి కుక్కల నియంత్రణ బాధ్యతలో ఉన్న అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామీణ పంచాయతీలలో స్టెరిలైజేషన్ కార్యక్రమాలు నిలిచిపోయాయి. పట్టణాల్లో అమలు చేస్తున్నారనే పేరుకే కార్యక్రమాలు నత్త నడకన కొనసాగుతున్నాయి. కుక్కల భద్రపర్చే కేంద్రాలు లేకపోవడం, అందుబాటులో వాహనాలు,సిబ్బంది తక్కువగా ఉండటం సమస్యలను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ప్రజల ఫిర్యాదులు కాగితాలకే పరి మితం కావడం ప్రజా ఆగ్రహాన్ని పెంచుతోంది. ఇదిలా ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలో 2022 సంవత్సరంలో సుమారుగా 24వేల824 మంది కుక్క కాటుకు గురైతే అందులో నల్గొండ జిల్లాలో 12వేల114మంది, సూర్యాపేట జిల్లాలో 8వేల110మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 4,600 మంది,అదే 2023 సంవత్సరంలో 30వేల672 మంది కుక్క కాటుకు గురైతే అందులో నల్గొండ జిల్లాలో 15వేల 312మంది, సూర్యాపేట జిల్లాలో 9వేల200 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 6వేల160 మంది,అదే 2024 సంవత్సరంలో 37 వేల 230 మంది కుక్కకాటుకుగురవుతే అందులో నల్గొండ జిల్లాలో 18వేల710 మంది,సూర్యాపేట జిల్లాలో 11వేల220 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 7వేల300మంది, అదే 2025 సంవత్సరంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 32 వేల600 మంది కుక్కకాటు గురవుతే అందులో నల్గొండ జిల్లాలో 16వేల 300 మంది, సూర్యాపేట జిల్లాలో 10 వేల 100 మంది,యాదాద్రి భువనగిరి జిల్లాలో 6వేల 200 మంది చొప్పున కుక్కకాటు గురైనట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.



### వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తం కావాల్సిందే..

పిచ్చికుక్కల దాడులు పెరిగినా యాంటీ రేబీస్ ఇంజెక్షన్లు అనేక ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభ్యం కాని పరిస్థితి. ఒకే ఇంజెక్షన్ కోసం ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులవైపు పరుగులు పెడుతున్నారు. ఖర్చులు భరించలేని పేద కుటుంబాలు మరింత ఇబ్బందులు పడుతున్నాయి.వీధి కుక్కల స్టెరిలైజేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేసి,చెత్త నిర్వహణలో కఠిన చర్యలు తీసుకోవాలని,రేబీస్ వ్యాక్సిన్‌ను అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలని,దాడులకు గురైన ప్రాంతాల్లో ప్రత్యేక శునక నియంత్రణ బృందాలు ఏర్పాటు చేసి వీధి కుక్కల దాడులనుంచి కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.వీధుల్లో శునకాల స్వైర విహారం కొనసాగుతుండగా, వాటి నియంత్రణలో అధికారుల నిరక్ష్య ధోరణి ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తోంది. సమస్యను చిన్నచూపు చూడకుండా అత్యవసరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ కేటాయించాలి

బహుజన్ సమాజ్ పార్టీ రామన్నపేట మండల అధ్యక్షులు నకిరేకంటి నరేష్

రామన్నపేట, నవంబర్ 16 ప్రభాతవార్త



జర్నలిస్టులందరికీ ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలిస్ట్ హెల్త్ స్కీం అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు నకిరేకంటి నరేష్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలి స్టులు కీలక పాత్ర పోషించారని, జర్నలిస్టులు లేకపోతే తెలంగాణ ఉద్యమం తారాస్థాయికి చేరేది కాదని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంటనే జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, జర్నలిస్టుకి హెల్త్ స్కీం అమలయ్యేలా చేస్తానని హామీ ఇచ్చి విస్మరించారని తెలిపారు. తెలంగాణ సాధించుకుని 21 ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు జర్నలిస్టులకు న్యాయం జరగలేని,రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. 21 సంవత్సరాలు గడుస్తున్నా మాజీ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఏవి జర్నలిస్టులకు ఇప్పటివరకు అమలు కాలేదు అన్నారు. హెల్త్ కార్డులు అమలు కాక అనేకమంది జర్నలిస్టులు అకాల మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే కార్పొరేట్ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా జర్నలిస్టులో హెల్త్ స్కీమ్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, అద్దె ఇళ్లల్లో ఉంటూ అనేక ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమాజంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టులకే న్యాయం జరగకపోవడం శోచనీయమని, ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం స్పందించి జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కోరారు.

## వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

రామన్నపేట, నవంబర్ 16 ప్రభాతవా

వవసాయ అధికారులు నారుమడి నిర్వహణపై ఎరువులు పురుగుల మందుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించి దిగుబడి పెంచేందుకు కృషి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో ఆదివారం జరిగిన రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ రబీ సీజన్ ప్రారంభం కావడంతో ఇప్పటికే రైతులు నార్లు పోస్తూ కేవలం ఎరువుల దుకాణ దారులు ఇచ్చిన విత్తనాలను మాత్రమే వేస్తూ పంట అనంతరం దిగుబడి రాక పెట్టుబడి పెట్టి అప్పులపాలవుతున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా వ్యవసాయ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించి ఎలాంటి విత్తనాలు వాడాలో ఏ సమయంలో ఎలాంటి ఎరువులు పురుగుమందులు వాడాలో గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులు పెట్టి నాణ్యమైన విత్తనాలను సూచించాలని అలా చేయకపోవడంతో ప్రస్తుతం మార్కెట్లో నడుస్తున్న అనేక రకాల ధ్రువీకరణ లేని కంపెనీలు విత్తనాలను అందిస్తూ వాటి మార్కెటింగ్ కోసం డీలర్లు రైతులకు అంటగట్టడంతో నాణ్యమైన పంట రాక దిగుబడి తగ్గుతుందని వాపోయారు. జిల్లా వ్యాప్తంగా 85 మంది వ్యవసాయ విస్తరణ అధికారులు 25 మంది మండల వ్యవసాయ అధికారులు మాత్రమే ఉన్నారని, అయినా ప్రతి ఒక్కరు జిల్లాలో ఉన్న 421 గ్రామాలకు ఒక్కొక్కరు నాలుగు గ్రామాల చొప్పున రైతు అవగాహన




సదస్సులు నిర్వహించి చలి తీవ్రతను తట్టుకొని నారుమడి ఎలా నిర్వహించాలో నాణ్యమైన విత్తనాలు ఏ కంపెనీవి వాడాలో సూచించాలని కోరారు. అదే విధంగా జింకు రైతులకు సరిపోను ప్రతిపాదనలు పై అధికారులకు పెట్టి కొరత లేకుండా అందరికీ సరిపోయేలా సకాలంలో తెప్పించడం కోసం ప్రయత్నం చేయాలని అన్నారు. నూతన సాంకేతికత విధానంతో పురుగుమందులు వాడినా పెట్టిన పెట్టుబడికి కనీసం దిగుబడి రాక ఇబ్బందులు పడుతున్నారని, దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్,సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం నాయకులు కందుల హనుమతు, కల్లూరి నగేష్,అంబటి సురేందర్ రెడ్డి, పాశం రాంరెడ్డి,ఎండీ రషీద్,బొల్ల వెంకన్న,కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక హోమాలు,పూజలు

భువనగిరి రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త



:20వ మండల పూజ మహోత్సవంలో భాగంగా భువనగిరి పట్టణం శబరి నగర్లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం బ్రహ్మశ్రీ శానగొండ శివ కిరణ్ శర్మ, కాశి పంతులు ఆధ్వర్యంలో గణపతి హోమం, ఓంకార ధ్వజారోహణ, మండల కాల హోమగుండ ఆవిర్భావము ధ్వజ పూజ,సుదర్శన హోమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నేటి నుండి జనవరి 14 వరకు అయ్యప్ప స్వాములకు నిత్య అన్న ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన పూజారి నరేంద్ర శర్మ,జితేంద్ర తివారి,మాజీ చైర్మన్ బెలిదె వెంకటేష్,మంచాల ప్రభాకర్, దిడ్డి సత్య, గాదే శ్రీనివాస్, చింత రవీందర్, చీకటిమల రాములు, ముఖ్య సలహాదారులు పసుపునురి నాగభూషణం, మంచి కొండ వినోద్,రావుల శ్రీధర్, చామ రవీందర్,పోకల సోమన్న,సుగ్గుల చంద్రశేఖర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలను రద్దు చేయాలి

.. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్

*మిర్యాలగూడ, నవంబర్ 16 ప్రభాతవార్త*

కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ద క్లాత్ మర్చంట్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాత్ మర్చంట్ లో పనిచేసే కార్మికుల చేత యాజమాన్యాలు వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు. 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి పది నుంచి 12 గంటలు పని చేయించుకుంటున్నారని ఆరోపించారు. రోజంతా కష్టపడిన కనీస వేతనం అందక వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాపింగ్ మాల్స్ లో విధులు నిలబడి ఉండాల్సి ఉంటుందని, దాని వలన అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. పెరిగిన ధరలతో వేతనాలు సరిపోక సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వచ్చే వేతనం సరిపోక అప్పుల పాలవుతున్నారన్నారుకనీసం కార్మికులు సంఘం పెట్టుకునే అవకాశం కల్పించకుండా ఒత్తడికి గురి చేస్తున్నారని చెప్పారు. క్లాత్ మర్చంట్ వర్కర్స్ కు కనీస వేతనం అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలుచేయాలన్నారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలను



రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. వర్కర్లు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం బలమైన ఉద్యమాలు చేయాలన్నారు. కార్మికల పక్షాన సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డబ్బికార్ మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా ధైద దేవయ్య, ఉపాధ్యక్షులుగా రాపోలు శ్రీనివాస్,జె. గురువయ్య, సహాయ కార్యదర్శిగా రఘుకుమార్, వెంకటస్వామి, కోశాధికారిగా సుబ్బారావు లను ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వవెంకటేశ్వర్లు,,జిల్లా సహాయ కార్యదర్శి డా.మల్లు గౌతంరెడ్డి, తిరుపతి రామ్మూర్తి, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పరు శురాములు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, ఆ యూనియన్ నాయకులు దేవయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

బీసీల న్యాయసాధన దీక్ష విజయవంతం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

*మిర్యాలగూడ, నవంబర్ 16 ప్రభాతవార్త*

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన బీసీల న్యాయసాధన దీక్ష విజయవంతం చేయాలని యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ పిలుపునిచ్చారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్య, ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థ ల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. లేదంటే



బీసీలను అణిచివేస్తున్న రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. దీక్షకు కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నాయకులు తమ్మడ బోయిన అర్జున్, ఎండి సలీం , పగిడి రామలింగయ్య యాదవ్, దశరథ్, పోలగాని వెంకటేష్ గౌడ్, జక్క నాగేశ్వరరావు, సిద్ధం రాజు, రవీందర్ గౌడ్, ఉపేందర్, గంగాధర్ తదితరులు మద్దతు తెలిపారు.

## నేడు మిర్యాలగూడలో మంత్రుల పర్యటన

ఔటర్ రింగ్ రోడ్డు, ఇతర పనులకు శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్,కలెక్టర్ ఇలా త్రిపాఠి

*మిర్యాలగూడ. నవంబర్ 16 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రులు సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. పౌర సరఫరాల శాఖ, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,రోడ్లు, భవన నిర్మాణల శాఖ, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లు హాజరుకానుండగా ఏర్పాట్లను ఆదివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రులు ఉదయం 9:30 గంటలకు హెలిప్యాడ్ ల్యాండ్ అయిన అనంతరం రోడ్డు మార్గం ద్వారా కాల్వపల్లిలో శెట్టి పాలెం నుంచి అవంతిపురం వరకు నిర్మిస్తున్న ఔటర్ రింగ్ రోడ్డు కు శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. ఈదులగూడ బైపాస్ లో గల కే ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన



బిల్డింగ్ ప్రారంభిస్తారన్నారు. హౌసింగ్ బోర్డులో ప్రభుత్వం జూనియర్ కళాశాల నందు నిర్మించిన నూతన భవనం ప్రారంభిస్తారని తెలిపారు.అనంతరం పట్టణంలోని ఫ్లైఓవర్ వద్ద పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో 75 కోట్ల 25 లక్షలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయంలో బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నప్రసాధ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. వారి వెంట కమిషనర్ శ్రీనివాస్, తాసిల్దార్ సురేష్ కుమార్ ఉన్నారు.

## రిజర్వేషన్ సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి

*మిర్యాలగూడ నవంబర్ 16 ప్రభాతవార్త*



వెనకబడిన తరగుతులకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని చేపట్టి ప్రజలను చైతన్యపరిచి రిజర్వేషన్ సాధించుకోవాల్సిన అవసరం బీసీ నాయకులపై ఉందని శాసన మండలి సభ్యులు, నల్గొండ డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ కోరారు.రిజర్వేషన్ సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టారు. ఈ సందర్బంగా ఏమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ బీసీ లకు రిజర్వేషన్ పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ, మండలిలో తీర్మానం చేసిందని, కేంద్రప్రభుత్వానికి బిల్లు కాపీ పంపడం జరిగిందని చెప్పారు. బిల్లు అమలు పరచకుండా గవర్నర్ వద్ద బిల్లును పెండింగ్ లో పెట్టింది కేంద్ర ప్రభుత్వమని తెలిపారు.ప్రతి బీసీ బిడ్డ బిల్లు అమలు కోసం ఉద్యమం చేపట్టి బీజేపీ నాయకులపై ఒత్తిడి తేవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పార్లమెంట్ లో బిల్లు పెట్టి ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, మాలోతు దశరథ నాయక్, పోల గాని వెంకటేష్ గౌడ్, వివిధ సంఘాల నాయకులు జక్కా నాగేశ్వరరావు, సిద్ధం రాజు,బోయపల్లి రవీందర్ గౌడ్, ఉపేందర్, గంగాధర్ పాల్గొన్నారు.

## చికెన్ వ్యర్థాలను, చెత్తను తొలగించిన వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి

*మిర్యాలగూడ, నవంబర్ 16 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని 25వ వార్డ్ కృష్ణ కాలనీ సీపీ ఆర్, రిత్విక్ అపార్ట్ మెంట్ ఏరియాలో చికెన్, ఇతర చెత్త వ్యర్థాలను వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి పర్యవేక్షణలో తొలగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 25 వ వార్డు ఇంచార్జ మాట్లాడారు. గుర్తుతెలియని వ్యక్తులు ఈ ప్రాంతంలో చికెన్, చెత్త వ్యర్థాలను పడేస్తుండటంతో ఈ ఏరియా ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి పేరుకుపోయిన చెత్తను ఐదు ట్రాక్టర్ల లో జేసీబీ తో నింపించి తొలగించినట్లు చెప్పారు. వ్యాపారులు, స్థానికులు ఈ ప్రాంతంలో చెత్తను డంప్ చేయకుండా మున్సిపల్ వాహనంలో వేసి సహకరించాలని కోరారు. చెత్త, ఇతర వ్యర్థాలతో రోగాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఇది గుర్తించి శానిటేషన్ ను పాటించాలని విజ్ఞప్తి చేశారు. చెత్త తొలగింపు ప్రక్రియలో శ్రీనివాస్, రాథోడ్ ఉపేందర్, యశ్వంత్, శంకర్ తదితరులున్నారు




## ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి

*తుంగతుర్తి. నవంబర్ 16. ప్రభాతవా*



ఆర్యవైశ్యులు ఐక్యతగా ఉండి అన్ని రంగాలలో రాంచినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తుంగతుర్తి మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ఎన్నుకొనికార్తీక వన మహోత్సవంలో పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి మండల ఆర్యవైశ్య మహాసభ సంఘ అధ్యక్షులుగా ఈగ నాగన్న ప్రధాన కార్యదర్శులుగా గుండా శ్రీనివాస్ కోశాధికారిగా మాశెట్టి వెంకన్న లు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం మహిళా సంఘం అధ్యక్షులుగా గుమ్మడవెల్లి అరుణ ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి అనూష, కోశాధికారి గోపారపు ఇందిర, యువజన సంఘం నూతన కమిటీలో అధ్యక్షులుగా సంతోష్, ప్రధాన కార్యదర్శిగా రమేష్ కోశాధికారిగా నిరంజన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య ,గుమ్మడవెల్లి సోమయ్య, ఈగ లక్ష్మయ్య ఓరిగంటి శ్రీనివాస్ గోపారపు సత్యనారాయణ ఓరుగంట అంతయ్య, గుమ్మడవెల్లి శ్రీను ,మండల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## అటెండర్ పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

*మిర్యాలగూడ, నవంబర్ 16 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అడవి దేవులపల్లి కేజిబివి పాఠశాలలో ఖాళీగా ఉన్న అటెండర్ (మహిళ) పోస్ట్ భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ఎస్ ఓ నాగలక్ష్మి ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈ నెల 18వ తేది వరకు అడవి దేవులపల్లి లోని కె జి బి వి పాఠశాలలో తమ దరఖాస్తులు సమర్పించాలని కోరారు. నిబంధనల ప్రకారం ఎంపిక ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

## ఆధ్యాత్మికత పెంపొందించేందుకే పాదయాత్ర

*మిర్యాలగూడ, నవంబర్ 16 ప్రభాతవార్త*

ప్రజలలో భక్తి భావం ఆధ్యాత్మికత పెంపొందించడమే లక్ష ్యంగా ప్రతి ఏటా కార్తీక మాసంలో సోమప్ప పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు




గురుస్వామి ఇనుకుల రామ్మోహన్ రావు అన్నారు. ఆదివారం గణేష్ మార్కెట్ వినాయక దేవాలయ ప్రాంగణం నుంచి ప్రారంభించిన శ్రీ శివశక్తి పాదయాత్ర సోమేశ్వరాలయం (సోమప్ప దేవాలయం) వరకు శివనామస్మరణతో విజయవంతంగా సాగిందన్నారు. ప్రత్యేక అలంకరణ అభిషేక పూజల అనంతరం దాతలు రచ్చ సత్యనారాయణ, కటకం రామకృష్ణ ల దాతృత్వంతో 1500ల మందికి అన్నప్రసాదం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కోల సైదులుముదిరాజ్, రచ్చ మధు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, జైని శ్రవణ్, కోల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం పంటలో తగ్గిన వరి దిగుబడి

### మొంథా తుఫాన్ ప్రభావంతో అన్నదాతకు వాటిల్లిన తీరని నష్టం దిగుబడి ధర తగ్గి రైతుల గగ్గోలు

నేరేడుచర్ల నవంబర్ 16 (ప్రభాతవార్త)

కోటి ఆశలతో వానాకాలం వరి సాగు చేసిన రైతులు దిగుబడి దారుణం తగ్గిపోవడంతో లబోదిబోమంటున్నారు, పంట చేతికొచ్చే సమయంలో గత నెల చివరి వారంలో మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నేలకొరకడంతో ఊహించని విధంగా దిగుబడి తగ్గింది శ్రమపడిన తమకు దక్కిన ఫలితం అంతంత మాత్రమేనని అన్నదాతలు వాపోతున్నారు, ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఫలితం పొందడానికి రైతులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు, తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన పంట కోతలు కోయాలంటే కోత మిషన్లన్నీ పొలాల్లోకి వెళ్లలేకపోవడంతో చైన్ కలిగి ఉన్న వర కొత మిషన్లతోనే చేయాల్సి రావడంతో ఆ మిషన్లకు డిమాండ్ పెరిగింది, పంట నేలకొరడంతో ఆశించిన దిగుబడి రాకపోగా వరి కోతల సమయం పెరగడంతో రైతులకు మరింత నష్టం వాటిల్లింది, అంతేకాకుండా ఇదే అదునుగా భావించి వరి కోతల యంత్రాల ఏజెంట్లు ధరలు పెంచడంతో రైతులకు మరింత భారం పెరిగింది, తుఫాన్ ప్రభావంతో సాగరాయకట్టులో సుమారు 40 నుండి 45 బస్తాల దిగుబడి రావాల్సి ఉండగా 30 నుండి



35 బస్తాల వరి ధాన్యం మాత్రమే దిగుబడి వస్తుంది దీంతో పెట్టుబడి యధాతధంగా ఉన్నప్పటికీ దిగుబడి తగ్గడంతో రైతుల గణనీయంగా తగ్గింది, ఈ సీజన్ లో కోతలు ప్రారంభమైన సమయంలో మిల్లర్లు కింటాకు 2600 రూపాయలు కొనుగోలు చేయగా గత నాలుగైదు రోజుల నుండి 2300 నుండి 2400 వరకు కొనుగోలు చేస్తుండడంతో ధర తగ్గడంతో రైతులు కుదేలవుతున్నారు, ప్రభుత్వం రైతుకు బోనస్ ఇస్తున్నప్పటికీ వడ్లను ఆరబోసి 17!! తేమ ఉండే విధంగా నిబంధన ఉండడంతో రైతులు కొనుగోలు కేంద్రాల కన్నామిల్లర్లకేవిక్రయించడానికి మొగ్గు చూపుతున్నారు, ఈ సంవత్సరం ఊహించని విధంగా కృష్ణా పరివాహక ప్రాంతంలో వర్షాలు కురిసి శ్రీశైలం సాగర్ ప్రాజెక్టులోకి సమృద్ధిగా నీరు చేరగా సకాలంలో సాగునీరు విడుదల చేసినప్పటికీ వరి నాట్ల నుండి కోతల వరకు



రైతులు అగచాట్లకు గురయ్యారు, ప్రస్తుత వానాకాలం సాగులో ఆది నుండి రైతులు సాగు చేయడంలో అనేక వ్యయ ప్రయాసలకు గురయ్యారు, ఈ సంవత్సరం గతంలో ఎన్నడూ లేని విధంగా యూరియా కొరత ఉండడంతో యూరియా కోసం అనేక పాటలు పడి క్యూలో నిలబడి సాధించాల్సిన పరిస్థితి నెలకొంది, అనంతరం శ్రమించి పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాలు తుఫాన్ ప్రభావంతో పంట నేలకొరిగింది, నేలకొరిగిన వరి పంట కోయడానికి వరి కోత యంత్రాలకు గతంలో కన్నా ఎక్కువ చెల్లించాల్సి రావడం, గతంలో కన్నా దిగుబడి తగ్గడంతో అన్నదాతకు తీరని నష్టం వాటిల్లింది, వానాకాలం పంటకు ఆశించిన ఫలితం లేకపోయినప్పటికీ రానున్న ఎండాకాలం పంటలోనైనా దిగుబడి పెరిగిండి ఆశాజనకంగా ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# 28 న జరిగే ఐక్య కార్మిక సంఘాల ధర్నా జయప్రదం చేయండి

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 16, (ప్రభాతవార్త :

నవంబర్ 28 న సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం, డిసెంబర్ 5 న రాష్ట్ర రాజధాని హైదరా బాదులో లేబర్ కార్యాలయం ఎదుట ఐక్య కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వ ర్యంలో కార్మిక సమస్యల పరిష్కారం కొరకు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటి యు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు ఎల్కా సోమయ్య గౌడ్, ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి ప్రసాద్, ఐఎఫ్టియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కామల్ల శ్రీను లు పిలుపునిచ్చారు. ఆదివారం హుజూర్ నగర్





పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన కార్మికుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఎస్సి హెల్త్ టెస్ట్ రద్దు తో పాటు వెల్ఫేర్ బోర్డు నిధులు ప్రైవేట్ ఇన్సూ రెన్స్ కంపెనీకి ప్రభుత్వమే నేరుగా చెల్లించే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. కార్మికుల సహజ మరణానికి రూ ఐదు లక్షలు, ప్రమాద మరణానికి రూ 10 లక్షలు, మహిళా కార్మికులకు ప్రసూతి, పెళ్లి కానుక కోసం రూ లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల ధర్నా కార్య క్రమం విజయవంతం కోసం ఈనెల 19 న నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే బైక్ ర్యాలీ ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావే శంలో కార్మిక సంఘాల నాయకు లు ములకలపల్లి పద్మ, లకావత్ బాలాజీ నాయక్, నరసింహా రా వు, జక్కి సురేష్, ధనావత్ నె హ్రూ, జె కోటేశ్వరరావు, బానో తు పార్వతి, షేక్ ముస్తఫా నకి రేకంటి అంజయ్య నందిపాటి సైదులు ఉప్పుతల రామకృష్ణ నాగులు గండు ఉపేందర్ తది తర కార్మికులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 16, (ప్రభాతవార్త:

నాడు విద్యార్థులుగా చదువు కున్న జ్ఞాపకాలను, అనుభూతు లను 1966.1967 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థు లు 59 సంవత్స రాల తర్వాత తాము చదివిన హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం కలుసు కొని ఆత్మీయంగా అనుభవాలను పంచు కొని యోగక్షేమాలు తెలు సుకొని దగ్గరయ్యారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకొని లేటు వయసు లో ఎంతో సంతోషంగా నాటి స్నేహితులతో ఆనందంగా ఒక రోజు గడిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో బంగారయ్య, ముషం పెంటయ్య, గుండా శ్రీని వాసరెడ్డి లింగనబోయిన సత్య నారాయణ, ఎన్.వి రాఘవరావు ఓటు



లక్ష్మయ్య, పోటు గోపాల్ రావు వక్కవంతుల మట్టపల్లి రావు, ఆర్. సత్యనారాయణ పొనుగుపాటి వెంకటేశ్వర్లు, రామి నేని. సత్యనారాయణ, యుగం ధరశర్మ, గజవెల్లి సత్యం, ఐ.సాం బులు వెంకటేశ్వర్లు కృష్ణారెడ్డి దేవమణి జంగమయ్య ప్రభాక రరావు తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కేంద్రం

మఠంపల్లి. నవంబర్ 16 (ప్రభాతవార్త.

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల ఏఐటీయూసీ కౌన్సిల్ సమావేశం పెదవీడు గ్రామంలో జరిగింది సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వమే సాధించుకున్న కార్మిక హక్కులను హరించే ప్రయత్నంలో భాగమే నరేంద్ర మోడీ విధానాలని అన్నారు దేశ జనాభాలో సగానికి పైగా కార్మిక వర్గం ఉన్నదని వారికి చేయాల్సింది చేయకపోగా ఉన్న హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నారని అన్నారు కార్మికులకు కనీస వేతనం 26000 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని స్కీం వర్కర్ల కనీస వేతనం ఈఎస్ఐ పిఎఫ్ గ్రాట్యుటీ రిటైర్మెంట్స్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి మండల నాయకుడు రన్నియా శనగండ్ల చిన్న జాను దేశ బోయిన వీరయ్య సయ్యద్ ఇబ్రహీం చిన్నప్పుంగు శ్రీను మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## రామాలయంలో లక్ష తులసి పూజ

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 16, (ప్రభాతవార్త :



హుజూర్నగర్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారామ చంద్ర స్వామి దేవస్థానం లో ఆదివారం మహిళ రైతుల ఆధ్వర్యంలో లక్ష తులసి పూజలు ఆలయ అర్చకు ల సారధ్యంలో వైభవంగా భక్తి పారవశ్యంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి ఆలయ అర్చ కులు, రంగభట్టరచార్యులు, భాస్కరాచార్యులు, మురళీకృష్ణ మాచార్యులు, శ్రీనివాసచార్యు లు అధ్యాపకులు, రైతు భాగవత భక్త మండలి పశ్య పిచ్చమ్మ కోట సూర్య ప్రకాశ్ రావు, పిచ్చమ్మ అధిక సంఖ్య లో మహిళ రైతు లు, భక్తులు పాల్గొన్నారు

## పార్టీ రిజర్వేషన్లు వద్దు చట్టపర రిజర్వేషన్లు ఇవ్వాలి



హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 16, (ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42!! రిజర్వేషన్ పార్టీ పరంగా కాకుండా రాజ్యాంగ చట్ట ప్రకారం ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్, ఎస్ టి యు యూనియన్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవిఎన్ మూర్తి, మలిదశ ఉద్యమ నాయకుడు చిలక రాజు అజయ్ కుమార్ లు అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణం లోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట బీసీ రిజర్వేషన్ న్యాయ పోరాట దీక్షలో పాల్గొని వారు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించాల న్నారు. లేనియెడల ప్రతి గ్రామం నుంచి బీసీలంతా మేమెంతో మాకంత అనే నినాదంతో ఢిల్లీ వరకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మేకల సైదయ్య, చికూరు అశోక్ గౌడ్, కొట్టు శేఖర్ శ్రీనివాస చారి, బండి నాగేశ్వరరావు చిలక రాజు సైదులు ములకలపల్లి రాంబాబు కొత్తూరు బ్రహ్మాచారి గొట్టి అంజి యాదవ్, కుమ్మరి కుంట్ల లలిత కంబాల సీతమ్మ అమ్మాజీ, సీతమ్మ వల్లపు దాసు మహేష్ గౌడ్ మేళ్లచెరువు ముక్కంటి హనుమంతు గౌడ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర గొప్పది

రాజాపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ జర్నలిస్టులందరి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనాది కాలం నుండి ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా పని చేస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు పత్రికలు, జర్నలిస్టులు కృషి చేస్తున్నారని అన్నారు. నేటి సమాజంలో పత్రికలు పెట్టుబడిదారీ వర్గాల చేతుల్లో బందీ అయిపోయిపక్షపాత ధోరణి పెరిగిపోయిందన్నారు. పత్రికల యాజమాన్యాల ఒత్తిడీలు, మరియు రాజకీయ నాయకుల బెదిరింపులతో జర్నలిస్టుల జీవితాలు అగమ్య గోచరంగా తయారయ్యాయని అన్నారు. రాష్ట్ర సాధనలో జర్నలిస్టులు పోషించిన పాత్ర అమోఘమైందన్నారు. జర్నలిస్టులందరికీ స్వేచ్ఛగా పనిచేసే వెసులుబాటును యాజమాన్యాలు కల్పించాలన్నారు. సాంకేతిక మార్పులను జోడించి ప్రతి సంవత్సరం సీనియర్ జర్నలిస్టుల తో జూనియర్ జర్నలిస్టులకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి వృత్తిపరమైన మెలకువలు అందించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూంలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



సుదీర్ఘ కాలం జర్నలిజంలో పనిచేసిన జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పత్రికా రంగాలకు కూడా ప్రభుత్వాలు తగిన సహకారం అందించాలన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

తుర్కపల్లి, నవంబర్ 16 ప్రభాతవా

_ద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయుడు దుగ్యాల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జయం ఫంక్షన్ హాల్లో శ్రీ వైష్ణవి ట్యుటోరియల్ 17వ వార్షికోత్సవాన్ని, బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే చదివే ముఖ్యమని, చదువు తోనే రాబోవు కాలంలో అనేక రకాల ఉద్యోగాలు సంపాదించవచ్చని అన్నారు. వైష్ణవి ట్యుటోరియల్ లో చదువుకొని చాలామంది విద్యార్థులు భవిష్యత్తులో మంచిగా స్థిరపడ్డారని ట్యుటోరియల్ యాజమాన్యాన్ని అభినందించారు. జీవితంలో మంచిగా స్థిరపడి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గుర్తించుకోవాలని అన్నారు విద్యార్థులను ప్రభుత్వ



పాఠశాలలో చదివిపించాలని, ప్రభుత్వ పాఠశాలలో మంచిగా చదివిన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు..ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవి ట్యుటోరియల్ వ్యవస్థాపకులు కూరేళ్ల కల్పన నాగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఎస్సారెస్పీ రెండో దశకు బియన్ రెడ్డి పేరుతో నామకరణ చేయాలి

**-సూర్యాపేట జిల్లాను బి ఎన్ రెడ్డి జిల్లాగా మార్చాలి**

**-ఏఐకెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు**

నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆదర్శలను త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించాలని ఈ క్రమంలో సూర్యాపేట జిల్లాను బి యన్ రెడ్డి జిల్లాగా మార్చి ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు ఆయన పేరుతో నామకరణం చేయాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు డిమాండ్ చేశారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో యూపీఎన్ఎం జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే రాష్ట్ర ధర్నా ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏఐకెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి



కుసుంబ బాబురావు మాట్లాడుతూ నైజాం రజాకార్ల దోపిడి పీడనలతో అణిచివేయబడి ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసేందుకు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో ఎంతో పోరాటపటిమతో గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి లక్షలాది ఎకరాలను పేదలకు పంచి సర్వం త్యాగం చేసిన త్యాగదనులను వారి ఆదర్శాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన గురు తరమైన బాధ్యత పాలకులపై ఉందని కానీ అది విస్మరించి చరిత్రలో ఎలాంటి గుర్తింపు లేని త్యాగాలు లేని వ్యక్తులను స్మరించే విధంగా చేస్తున్నారని ఇంతకంటే ఘోరం మరొకటి ఉండదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే విధంగా పాఠ్యాంశంలో చేర్చి స్మృతి చిహ్నాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో తెలంగాణ విముక్తి చేసిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువ నిర్మించాలని తద్వారా ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లా వాసులకు సాగు త్రాగు నీటిని అందించాలని ఎంతో పోరాడి అప్పటి పాలకులపై ఒత్తిడి తెచ్చి సాధించిన అమరజీవి కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి పేరును ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు నామకరణం చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా తక్షణమే నామకరణం చేయాలని అలాగే ట్యాంకుబండుపై బి.యన్.రెడ్డి కాంస్య విగ్రహాన్ని, స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా ఈనెల 19న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూపీఎన్ఎం, ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శులు కన్నం వెంకన్న వంగల రాగసుధా ఏఐసిటియు జిల్లా కోశాధికారి మహమ్మద్ మసూక్ రైతు వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు కలకోట్ల యాదగిరి దామ సాంబయ్య కొల్లేటి సీతారాములు మహమ్మద్ అలీ సాబ్ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి జిన్నింగ్ మిల్లుల సమస్యలు పరిష్కరించాలి

దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త

పత్తి జిన్నింగ్ మిల్లుల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం గిర్నిబావి సెంటర్లో రైతు సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాపాసా కిసాన్ యాప్ వలన వరంగల్ జిల్లాలోని మిల్లులకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సి సి ఐ వారు పత్తి మిల్లులకుపత్తి ముడి సరుకులు ఇచ్చి 500 కేజీ పత్తికి ఒక బెల్కు 1400 రూపాయలు ఇస్తున్నారు రైతులను దిగుమతి ఖర్చు లోడింగ్ కరెంట్ బిల్లు పత్తి జిన్నింగ్ మిల్లులు బరిస్తున్నారన్నారు. కానీ ప్రతి సంవత్సరం పెరుగుతున్న చార్జీలకు అనుగుణంగా సిసిఐ వారు ధరలు పెంచడం లేదని ప్రతి సంవత్సరం దూది దిగుబడిని బట్టి నెలకోసారి ధరలను నిర్ణయించేవారు. ప్రస్తుతం 15 రోజులకోసారి నిర్ణయిస్తున్నారు. సీ సిసిఐవారు అన్ని జిన్నింగ్ మిల్లులకు అవకాశం ఇవ్వకుండా కొన్ని మిల్లులకే అవకాశం ఇస్తున్నారు కానీ చాలా మిల్లులు మూతపడుతున్నాయని జిన్నింగ్ మిల్లుల కెపాసిటీ బట్టి అన్ని మిల్లులకు సీసీఐవారి అవకాశం కల్పించాలని ఎకరాకు 7 క్వింటాల్ విధానం రద్దు చేయాలన్నారు. జన్నింగ్ మిల్లులకు 5 6 నెలలే పని ఉంటుందని, జిన్నింగ్ మిల్లులు నష్టం కలగకుండా ప్రస్తుతం సీసీఐ విధానాన్ని సవరించాలన్నారు. పత్తి కొనుగోలుపై ఆంక్షలు ఎత్తివేయాలని రైతులకు జిన్నింగ్ మిల్లులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు.





# హక్కులు పొందాలంటే ఐక్యత కీలకం..



.ఆలేరు, నవంబర్ 16,ప్రభాతవా

హక్కులు పొందాలంటే ఐక్యత కీలకమని కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు గంగదారి సుదీర్ కుమార్ అన్నారు. ఆదివారం ఆలేరు మండల సంఘం ఆధ్వర్యంలో బీసీ కాలనీలో విస్తృత స్థాయి సమావేశం సుదీర్ కుమార్ అధ్యక్షుతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఏండ్లుగా కుమ్మరులు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచారన్నారు. కుమ్మరులు కలిసి కట్టుగా ఉండి పోరాడితే తప్పా.. మన హక్కులను సాధించలేమన్నారు. కుమ్మరుల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలంటే ముందుగా అందరూ ఒక్కతాటిపై ఉండాలన్నారు. సొంతంగా చేయలేని పనులు సంఘంగా ఏర్పడటం వల్ల చేయవచ్చన్నారు. కుండలు చేసే అధునాతన పరికరాలు ప్రభుత్వ సబ్సిడీతో పొందడం మన హక్కు అన్నారు. కుమ్మరులు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి, హక్కుల్ని దక్కించుకోవడానికి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు కోరుటూరి బాలరాజు, మీడియా విభాగం కోరుటూరు ఉపేందర్, రాజకీయ విభాగం కోరుటూరు సతీష్, మండల ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్, కొరుటూరీ నరసింహులు, గంగాధరి ఇస్తారి, గంగాధరి సాయికిరణ్ ,గంగాధరి సత్తయ్య, సాయి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరీ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లయ్య కుటుంబానికి భాస్కర్ సాయం



రాజాపేట, నవంబర్ 16, ప్రభాతవార్త :

కుర్రారం గ్రామంలో ఎర్రగుంట ఎల్లయ్య మృతి చెందగా కుటుంబానికి ఆదివారం బిఆర్ఎస్ నాయకులు బొడ్డు భాస్కర్ 5000 రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో రేకులపల్లి మల్లారెడ్డి, పెంటపర్తి రవీందర్ రెడ్డి, పాండవుల బసవయ్య, పాండవుల లింగయ్య, నంద ఐలయ్య, సోలిపురం గోపాల్, యాదగిరి, పాల్గొన్నారు.

# రాజాపేట లో డబ్బులు ఇస్తేనే నీటి సరఫరా.

రాజాపేట, నవంబర్ 16, ప్రభాతవార్త :

రాజాపేట మండల కేంద్రం లో గ్రామ పంచాయతీ వాళ్ళు నీటి సరఫరా ఇష్టమొచ్చినట్లు చేస్తున్నారు. భగీరత ఉద్యోగులతో కలసి పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి ల నిరక్ష్యం వల్ల సిబ్బంది డబ్బులు తీసుకుని నీటి సరఫరా చేస్తున్నారు. దీంతో పలు వాడలలో నీళ్ల లేక ఇబ్బందులు పడుతూ వున్నారు. 10 రోజులలో రెండుసార్లు కూడా సరిగ్గా నీళ్ల రాలేవని ప్రజలు చెబుతున్నారు. ఈ విషయం సెక్రెటరీ కి చెప్పినా స్పందించడం లేదని చెబుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించాలని, గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయనున్నట్లు ప్రజలు చెప్పారు. ప్రజలు ఫోన్ చేసిన వెంటనే స్పందిస్తున్నట్లు నీటి సరఫరా చేస్తున్నట్లు సెక్రటరీ వెంకటేష్ తెలిపారు.

## బాల్య మిత్రుల మానవత్వంబాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 16(ప్రభాతవార్త)*

జాజిరెడ్డిగూడెం మండలం సాకలిగూడెం గ్రామానికి చెందిన గుగ్గిల నరసయ్య భార్య రాణి ఇటీవల అనారోగ్యంతో మరణించడం కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచింది. ఈ దుర్వార్త తెలిసిన వెంటనే విజ్ఞాన్ ఉన్నత పాఠశాల 2000–2001 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన నరసయ్య సహపాఠులు మానవత్వంతో ముందుకు వచ్చారు.పాత స్నేహాన్ని మరువకుండా, బాధిత కుటుంబానికి తోడుగా నిలవాలని నిర్ణయించిన వారు కలిసి ..35,500 (ముప్పై ఐదు వేల ఐదు వందల రూపాయలు) ఆర్థిక



సాయం అందించారు.తమ సహచరుడి కుటుంబం కష్టాల్లో ఉందని తెలుసుకున్న స్నేహితులు ఎలాంటి ఆహ్వానం లేకుండా, ఎలాంటి ప్రాధాన్యత కోరకుండా స్వయంగా ముందుకు వచ్చి ఆర్థిక భారం కొంత తగ్గించేందుకు సహకరించడం ఆదర్శంగా నిలిచింది.

## పచ్చిక నడుమ ఎండిన ఒంటరి చెట్టు ప్రకృతి మనసులో దాచుకున్న మోన గాయం

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 16 (ప్రభాత వార్త)*

అర్వపల్లి బతుకమ్మ చెరువు వద్ద సాయంత్రం ఓ అద్భుత దృశ్యం రూపుదిద్దుకుంది. చుట్టూ పచ్చిక పూసి, నీరు అద్దంలా మెరిసిపోతూ, చేపలు జలకళలో ఈదుతూ, కొంగలు ఆకాశానికి తెల్లని రెక్కలతో అందం జోడిస్తుండగా చెరువు మొన్నమొన్నటి కథల్ని మళ్లీ జీవితం చేస్తోంది.అయితే ఈ సజీవ సౌందర్యం మధ్యలో నిలిచిన ఎండిన ఒంటరి తుమ్మ చెట్టు మాత్రం ఒక అర్థం చెప్పని మోన చరిత్రలా కనిపించింది. పచ్చిక నడుమ నిలిచిన ఆ ఒంటరి చెట్టు కాలమనే చిత్రకారుడు దానిపై ఏదో నిశ్శబ్దాన్ని రాల్చినట్టుగా ఉంది. ప్రకృతి హృదయంలో దాచుకున్న అనుభూతిలాగా చెరువు ప్రశాంతతను మరింత లోతుగా చూపించింది.చెరువు జీవప్రవంతిలో చేపల నర్తనం, కొంగల రెక్కల సవ్వడి, పసిడి సూర్యాస్తమయపు వెలుతురు అన్నీ ఆ చెట్టును చుట్టూ కదలాడుతున్నా..ఆ చెట్టు మాత్రం ఒకే ఒక మాట చెబుతోంది నిశ్శబ్దంలో కూడా ప్రకృతి మాట్లాడుతూనే ఉంటు ంది.జాతీయ పత్రికా దినోత్స వం సందర్భంగా ప్రకృతిని, సమాజాన్ని, సత్యాన్ని నిర్భయంగా ప్రతిబి ంబిస్తూతమ కలంతో వెలుగు నింపుతున్న అన్ని



పాత్రికేయ మిత్రులకుప్రభాత వార్త కుటుంబం తరఫున హృదయపూర్వక శుభ.ాకాంక్షలు.

## మరణించిన కుటుంబానికి రాజ్యాంగ పరిరక్షణ సమితి సాయం

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 16(ప్రభాత వార్త)*

తిమ్మాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తడకమళ్ళ లచ్చయ్య కుటుంబాన్ని ఆదివారం రాజ్యాంగ పరిరక్షణ సమితి మండల కోఆర్డినేటర్ జీడి వీరస్వామి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ..5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు.కుటుంబాన్ని ధైర్యం చెప్పి, సమాజం ఎప్పుడూ తోడుగా ఉంటుందనే నమ్మకాన్ని కలిగించడమే తమ లక్ష ్యమని జీడి వీరస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో జీడి ఎల్లయ్య, బింగి బాలరాజు, జీడి సైదులు, సిద్ధి రాము, పెరమాండ్ల కనకయ్య, బొడ్డు అయోధ్య, బొడ్డు శ్రీరాములు, జీడి మల్లయ్య, జీడి రవీందర్, మిరియాల సుదర్శన్, డేవిడ్



కుమార్ తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.స్థానికంగా మానవీయతను చాటిన ఈ చర్య గ్రామ ప్రజల ప్రశంసలను అందుకుంది.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి


*నూతనకల్.. నవంబర్ 16 ప్రభాతవార్త..*

ఐకెపి,పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. అదివారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని ఎలాంటి తరుగులు లేకుండా కొనుగోలు చేసి రైతుల ధాన్యానికి బిల్లులు, బోనస్ ను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నోటికాడికి వచ్చిన సమయంలో తుపాన్ తో రైతులు చాలా నష్టపోయారని అన్నారు.తుఫాన్ తో నష్టపోయిన రైతులకు వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక ఆధారంగా నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని



కోరారు.నష్టపోయిన రైతులకు నిధులు కేటాయించి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి,మండల కమిటి సభ్యులు తొట్ల లింగయ్య,బొజ్జ శ్రీను, బత్తుల జనార్దన్,కూసు సైదులు, గాజులు జానయ్య,సామ సురేందర్ రెడ్డి,అనంతుల రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడిలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



*తిరుమలగిరి నవంబర్ 16 ప్రభాతవార్త*

తిరుమలగిరి సాయిబాబా మందిరంలో పూజారి కిరణ్ శర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు ఈ సందర్భంగా కార్తీక మాసంలో భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలను చేశారు కిరణ్ శర్మ సత్యనారాయణ స్వామి వ్రతాలను గురించి ప్రత్యేకంగా సత్యనారాయణ స్వామి ప్రత్యేకతను భక్తులకు వినిపించారు సత్యనారాయణ స్వామి విశిష్టత గురించి తెలియజేశారు కార్యక్రమంలో మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

తుంగతుర్తి . నవంబర్ 16. ప్రభాతవా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా సేవలందించడంలో లయన్స్ క్లబ్ ముందు వరుసలో ఉందని లైన్స్ క్లబ్ సభ్యులు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో సూర్యాపేట, తుంగతుర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష ్యంతో క్లబ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ఉదయం ప్రారంభమైన శిబిరంలో ప్రముఖ నేత్ర వైద్యులు పాల్గొని సుమారు 105 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ముత్యబిందు, దూరదర్శనం, సమీప దృష్టి సమస్యలు, కంటి ఒత్తిడి వంటి పలు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు సకాలంలో చేయించుకోవడం చాలా ముఖ్యమన్నారు. ముఖ్యంగా కంటి సమస్యలు ముందుగా గుర్తిస్తే పెద్ద సమస్యల నుంచి తప్పించుకోవచ్చు అని తెలిపారు.ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై సేవలు పొందారు. భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నట్లు క్లబ్ సభ్యులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కేతిరెడ్డి లతా రెడ్డి,స్ఫూర్తి జిల్లా ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు కేతిరెడ్డి పద్మా రెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు నిమ్మల వేణు, యాదగిరి, ఒరుగంటి శ్రీనివాస్, సుభాష్, తల్లాడ శ్రీను, కీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## కానిస్టేబుల్ మృతి బాధాకరం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ శీలం కమలాకర్ మృతి బాధాకరమని ఎస్పీ నరసింహ అన్నారు. కానిస్టేబుల్ పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ కమలాకర్ మృతి చెందడం చాలా బాధాకరమని,ఈ సంఘటన ఎంతో దురదృష్టకరమని, కమలాకర్ మంచి సర్వీస్ రికార్డు కలిగిన వ్యక్తి అని ఒక మంచి పోలీస్ ను కోల్పోయాం అని ఎస్పీ నరసింహ ఆవేద వ్యక్తం చేశారు, కమలాకర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం అని, కమలాకర్ ఆశయాలు, ఆలోచనలు ముందుకు తీసుకెళతాము అన్నారు, పోలీసు సిబ్బంది అనుక్షణం ప్రజల రక్షణలో, సమాజ రక్షణలో ప్రాణాలు పణంగా పెట్టీ నిరంతరం పని చేస్తున్నారని అన్నారు.విధుల నిర్వహణలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ప్రసన్న కుమార్, సీఐ నాగేశ్వరరావు, సీ ఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర కార్తీక చివరి ఆదివారం..సూర్యక్షేత్రంలో భక్త జన సందోహం

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 16(ప్రభాతవార్త)*



కార్తీక మాసం చివరి ఆదివారం కావడంతో అర్వపల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రం భక్తులతో కళకళలాడింది. తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం, అర్చన, అలంకరణ శాస్త్రోక్తంగా నిర్వహించగా, మధ్యాహ్నం 12 గంటలకు సౌర హోమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు రజిత జనార్దన్, గణపురం నరేష్, ఇంద్రారెడ్డి యాదగిరి, మణికంఠ, బిల్దేరి లక్ష ్మయ్య పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలను అర్చకులు భీం పాండే, అంకిత పాండే చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వనభోజనాలను ఏర్పాటు చేయగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆర్థికపరమైన మోసాలకు పాల్పడితే చర్యలు

*ప్రభాతవార్త నడిగూడెం,(సూర్యాపేట)*

స్థిరాస్తి భూములకు లాటరీలు నిర్వహిస్తూ ఆర్థికపరమైన మోసాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నరసింహ హెచ్చరించారు. జిల్లాలో అక్కడక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మరికొంతమంది వ్యవస్థీకృతంగా ఏర్పడి "1000 కట్టు, ఫ్లాటుపట్టు" అంటూ లాటరీ నిర్వహిస్తున్నారని ఇది చట్టపరంగా నేరమని ఎస్పీ తెలిపారు. ఈ వ్యవస్థీకృతమైన ఆర్థిక మోసం అని అన్నారు. ఇలాంటివి పోలీసు దృష్టికి రావడంతో కొంతమందిని ఇలాంటివి మోసపూరితమైన ఆర్థిక నేరమని హెచ్చరించామని ఈ విధమైన నేరాలకు ఎవరైనా పాల్పడితే అలాంటి వారుపై చట్ట పరంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలిపారు. ఇలాంటి లాటరీలకు ప్రజలు డబ్బు కట్టి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**చౌటుప్పల్, నవంబర్ 16 ప్రభాతవా**

చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి అయ్యప్ప స్వామికి అన్న ప్రసాద నైవేద్యమును సమర్పించారు. ఈనెల 16వ తేదీ నుండి 2026 జనవరి 11వ తేదీ వరకు అయ్యప్ప దీక్షపరులకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటి రోజు దేవాలయంలో చెవ్వగోని వెంకటేష్ గౌడ్ దంపతుల కుమార్తె భవ్య శ్రీ పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెల్గ రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుండు మల్లయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, దేవాలయ వ్యవస్థాపక



అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, నాయకులు తిరుపతి రవీందర్, మంచికంటి భాస్కర్, బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి గురుస్వామి, చింతల సాయిలు, బాబా షరీఫ్, బొడిగే బాలకృష్ణ, కంచర కుంట్ల రామ్ రెడ్డి, ఎస్ కె జానిబాబు, మునుకుంట్ల సత్యనారాయణ, పెద్దగోని రమేష్, చెనగోని అంజయ్య, సోమవరపు సత్తయ్య గుప్త, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త, గుజ్జుల రవీందర్ రెడ్డి, పస్తం గంగా రాములు, గుర్రం వెంకటేశం, సుక్క సుదర్శన్ స్వామి, గుత్తికొండ సుధీర్, దేవాలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి, అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే

### కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**చౌటుప్పల్, నవంబర్ 16 (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని లక్కారం చెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో మంజూరు చేసిన 90వేల చేప పిల్లలను ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మత్స్యకారులతో కలిసి చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నట్లుగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ చైర్మన్ పాశం సంజయ్ బాబు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ



సైదులు గౌడ్, నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, ఎండి హన్ను, బత్తుల విప్లవ కుమార్, కంచరకుంట్ల రాంరెడ్డి, దుబ్బాక ఆకాష్ రెడ్డి తదితరులతో పాటు పెద్ద ఎత్తున మత్స్యకారులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ఎల్లంబావి గ్రామంలో నూతనంగా చేపట్టిన శ్రీ సీతారామ లక్ష్మణులు, శ్రీ సరస్వతి దేవి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయముల సముదాయం నిర్మాణం పనులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుర్రం కొండయ్య, మాజీ ఎంపీటీసీ కంది జంగమ్మ భూపాల్ రెడ్డి, పన్నాల ప్రతాపరెడ్డి తదితర దేవాలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా తీర్పును గౌరవించాలి

**(ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)**

బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా తీర్పును గౌరవించడం నేర్చుకోవాలి అని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం తక్కువ, కోట్లకు కోట్లు సంపాదించుకోవడం ఎక్కువ అనే విధంగా బిఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వం పాలన చేసింది అని అన్నారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి 200 కోట్లు ఖర్చు చేసిందని, అధికారాన్ని దుర్వినియోగం చేసి గెలిచింది టిఆర్ఎస్ అని ఎద్దేవ చేశారు. ప్రజల మద్దతుతో గెలిచింది కాంగ్రెస్ అని అన్నారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో వల్లల నవీన్ యాదవు ను అఖండ మెజార్టీ తో గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



తాను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఏడు బూతులలో ప్రచారం చేశామని ఆ బూతులో మంచి మెజార్టీ కూడా వచ్చిందని తెలిపారు. ప్రతిపక్ష హోదాలో ఉండి సహకారాన్ని అందించాలని, తమ సహకారాన్ని స్వాగతిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు గట్టు శ్రీను, ఊర రామ్మూర్తి, , మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, నేరెళ్ల మధు, దేవేందర్,భైరబోయిన శ్రీను, తండు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, కుంచం అంజయ్య, యాట వెంకన్న, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ తపాల ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**సూర్యాపేట టౌన్, నవంబర్ 16, (ప్రభాతవార్త:**

గ్రామీణ తపాలా ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వారి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు నిరంతర ఉద్యమాలు చేపడుతామని ఏఐజీడీఎస్యు ఆల్ ఇండియా మాజీ జనరల్ సెక్రటరీ ఎస్ఎస్ మహదేవయ్య కేంద్ర ప్రభుత్వాన్ని, పోస్టల్ శాఖను డిమాండ్ చేశారు ఆదివారం సూర్యాపేట పట్టణంలోని స్టార్ బంకెట్ హాల్లో సర్కిల్ ఉపాధ్యక్షులు శంకరయ్య అధ్యక్షతన గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రసర్కిల్ 5వ ద్వైవార్షిక మహాసభలు రెండో రోజు కొనసాగగా విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడారు తాను గత 25 సంవత్సరాలుగా ఏఐజీడీఎస్యు ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీగా పనిచేస్తున్నానని 34 ఏళ్ల తన సర్వీసులో ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా అయినా జీడిఎస్ ల సమస్యలపై ఆల్ ఇండియా జీడిఎస్ ల సహకారంతో ఉద్యమాలు చేపడుతూనే ఉన్నామని గత డిసెంబర్ 23న జరిగిన నిరవధిక సమ్మె సందర్భంగా అన్ని రాష్ట్రాల్లో సమ్మె ఉధృతం కావడం వల్ల ముఖ్యంగా తెలంగాణ, ఏపీ, చతిస్గడ్, జార్ఖండ్, గుజరాత్, సమ్మె ఉధృతంగా కొనసాగిందని అందుకే ప్రభుత్వం ఎంగేజ్మెంట్ రూల్స్ ఉపయోగించి అనేకమంది జీడిఎస్ ని టర్మినేట్ చేశారని వారందరిని విధుల్లో చేరేవరకు డివిజన్, సర్కిల్ నాయకులు ఎంతో కృషిచేసి విజయం సాధించాలని అందులో భాగంగా గత నెల తొమ్మిదిన తను కూడా టెన్ బి నోటీస్ ఇచ్చి విధులను తొలగించారని ఇది కొందరు అధికారులు చేసిన కుట్రని అన్నారు దీనికి నేను భయపడడం లేదని తిరిగి మరల విధుల్లోకి చేర్తానని విశ్వాసం ఉందని అందుకు మీ పోరాటాలే నిదర్శనం అన్నారు ఎనిమిదో వేతన సంఘంలో జీడిఎస్లను తీసుకునే వరకు పోరాటం చేస్తామన్నారు అంతకుముందు ఇంచార్జ్ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ సుబ్రమణి ఎన్ ఎఫ్ పి మాజీ జనరల్ సెక్రటరీ సురేష్ మాట్లాడుతూ మహాదేవయ్య తిరిగి విధుల్లో చేరేవరకు కేంద్ర నాయకత్వం ఇచ్చే పిలుపుమేరకు ఉద్యమాలు నిర్వహించాలని కోరారు అనంతరం కేంద్ర రాష్ట్ర సంఘాల నుండి విచ్చేసిన నాయకులను రాష్ట్ర సర్కిల్ ప్రధాన కార్యదర్శి బండి జయరాజ్ ఆధ్వర్యంలో సన్మానించి నూతన కమిటీని వెల్లడించారు కాగా రాష్ట్ర సర్కిల్ అధ్యక్షులుగా శంకరయ్య ప్రధాన కార్యదర్శిగా బండి జయరాజ్ సహాయ కార్యదర్శిగా నాగరాజు తోపాటు 15 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారిని కూడా సన్మానించారు దీంతో రాష్ట్ర మహాసభలు ముగిశాయి ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సంఘం అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు బివి రావు, సంఘం నాయకులు పట్టాభి రామయ్య, ముతేష్,వారి, ముక్తర్మమ్మద్,ఆంజనేయులు, ఓ లింగయ్య, రిసెప్షన్ కమిటీ చైర్మన్ నాగరాజు సూర్యాపేట డివిజన్ ప్రెసిడెంట్ చలిగంటి పుల్లయ్య, కోశాధికారి కరుణాకర్,జలాల్, తిరుపతయ్య, సత్యం, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన సిడబ్ల్యూసి సభ్యులు, డివిజన్ కార్యదర్శులు, బేరర్స్, తదితరులు పాల్గొన్నారు...

## చౌటుప్పల్ వార్త



## దేవాలయంలో బోర్ మోటార్ దాత



చౌటుప్పల్, నవంబర్ 16 ప్రభాతవార్త,యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములు, భక్తుల సౌకర్యార్థం చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవకుమార్ గౌడ్ తన సొంత నిధులతో బోర్ ను వేయించడంతో పాటు దేవాలయం ముందు షెడ్డుకు విరాళంగా ధనరూపేన సహకారం అందించారు. దేవాలయం ఆవరణలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాత విప్లవ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. బోర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు నాగిళ్ళ రామచంద్రం, ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి ఎలుక రాజు నాగరాజు, ఉపాధ్యక్షులు ఉప్పుగుల శ్రీనివాస్ గౌడ్, తోర్పునూరి నరసింహ గౌడ్, గట్టు పవన్, నక్కెరగంటి శ్రీశైలం, చెవగోని మహేష్ గౌడ్, ఉదరి యాదయ్య, జక్కర్తి శేఖర్, ఊదరి మారయ్య, గౌరవ సలహాదారులు బత్తుల శ్రీశైలం గౌడ్, అన్నమోని గోవిందరాజు, ఆలయ ప్రధానార్చకులు పి.సంతోష్ కుమార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## వందో వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 16 (ప్రభాతవార్త,**



సమస్యలే లక్ష్యంగా నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ వాటి పరిష్కారం కోసం పాటుపడుతున్న ఘనత సిపిఐ కి దక్కిందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చని గాలయ్య అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలో భారతకమ్యూనిస్టు పార్టీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నారాయణపురం మండకేంద్రంలో నవంబర్ 19 వ తేదిన పార్టీ 100వ వార్షికోత్సవంను పురస్కరించుకొని వస్తున్న ప్రచార జాతాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం పార్టీకార్యదరి పల్లె మలారెడ్డి, సహాయ కార్యదర్శులు, సింగపంగ మల్లయ్య, పందుల యదగిరి, వీరమల్ల యదయ్య, సూరపల్లి జనార్ధన్, నిలావత్ రవి , చిలువేరు సంజీవ, చిలువేరు బిక్షం, చిలువేరు రమేష్, పందుల వెంకటయ్య, చింతకింది ముత్యాలు, దోర్నాల బిక్షం, సింగపంగ రమేష్, ఎర్రోళ్ల అంజయ్య, చికిలమెట్ల బిక్షం, కర్నాటి మారయ్య, పాక చిన్న జంగయ్య, పల్లె రాములు, కందుల మోహన్, గద్దం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వెంపటి లో ఘనంగా అయ్యప్ప స్వామిపడిపూజ మహోత్సవం

*తుంగతుర్తి. నవంబర్ 16. ప్రభాతవా*

మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఆదివారం అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగింది. గురు స్వామి రచ్చ చంద్రమోళి ఆధ్వర్యంలో దేవారపు రమేష్అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని రకరకాల పూలతో,పండ్లతో అలంకరించారు. భక్తి భావంతో, అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. వందల సంఖ్యలో అయ్యప్ప స్వాములు పూజకు హాజరై అయ్యప్ప స్వామికి భజనలతో కీర్తనలతో ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు ..అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు చిర్ర దామోదర్,



దేవరపు రమేష్,మురళి, చిర్ర నరేష్, సంపత్, వీరయ్య, వరుణ్, శ్రీనివాస్, శివ స్వాములు రేగటి లింగయ్య, నరసయ్య వేణు, సాంబయ్య, శంకర్, మల్లయ్య, వెంకన్న, అంజయ్య, మహేష్, పుల్లూరు వెంకన్న, వెంకన్న, రాము, వీరస్వామి, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అయ్యప్ప, శివ స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు ప్రాధాన్యతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

.ఐదు కోట్ల వ్యయంతో చేపట్టనున్న స్టేడియం అభివృద్ధి పనులు.

*.నూతనకల్.. నవంబర్ 16 ప్రభాతవార్త.*



.క్రీడలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మర్రి సత్యనారాయణ రెడ్డి మినీ స్టేడియం అభివృద్ధి పనులకుగాను స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు కోట్ల రూపాయల వ్యయంతో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.మండలంలోని విద్యార్థులు,యువతకు అందుబాటులో ఉండే విధంగా వారి జీవితంలో క్రీడల ప్రాముఖ్యత ఉపయోగకరంగా ఉండేలా స్టేడియం నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా స్థల దాత మర్రి సత్యనారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సమిష్టి కృషితో విజయాన్ని సాధించడం జరిగిందని,అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టి కృషితో పూర్తిస్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థలదాత మర్రి సత్యనారాయణరెడ్డి,జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,తుంగతుర్తి సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,డిసిసి ప్రధాన కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్,జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి,తొణుకునూరి సైదులు గౌడ్, బొడ్డుపల్లి అంజయ్య,ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్,చంద్రారెడ్డి,కాటేపల్లి దేవకుమార్,బాణాల సుదర్శన్ రెడ్డి,నకిరేకంటి వెంకన్న,అంబేద్కర్,సూరయ్య, కొరివి గంగయ్య,నెల్లుట్ల మహేష్, సురేందర్,సాబాధి వాసు,వెంకట్ రెడ్డి,మోహన్ నాయక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దళితుల ఐక్యత పై దేశవ్యాప్తంగా రాజకీయ కుట్ర

మాల మహానాడు, రాక్స్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ .ఆర్ఎస్ రత్నాకర్

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణ పేరుతో మోడీ,బీజేపీ దేశవ్యాప్త దళిత ఐక్యతను విడగొట్టే కుట్ర చేస్తోందని మాల మహానాడు,రాక్స్ నేషనల్ ప్రెసిడెంట్ డా. ఆర్.ఎస్. రత్నాకర్ తీవ్రంగా విమర్శించారు.భువనగిరిలో శనివారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారత చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణ అనే పేరిట దళితుల ఐక్యతను ధ్వంసం చేసే యత్నం జరుగుతోందని ఆరోపించారు.వర్గీకరణకు బీజం వేసింది కాంగ్రెస్ నని,దాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసింది బీజేపీన ని ఆయన ఆరోపించారు.ఎస్సీ వర్గీకరణను దేశంలో మొట్టమొదట పంజాబ్, హర్యానాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిందని,ఆ బీజాన్ని దేశవ్యాప్తంగా వ్యాప్తి చేసింది ప్రధాని మోదీ ప్రభుత్వం అని అన్నారు.తెలంగాణలో ముందుగా వర్గీకరణ ప్రయోగం చేయడం, తరువాత




కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వ్యూహం గా వర్గీకరణకు శ్రీకారం చుట్టిందని ఆయన ఆరోపించారు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో మాల వర్గం ఎన్నడూ చూడనిఅతి గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోందని,మాలల ఉనికే ప్రమాదంలో పడిందని ఆయనహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కంచి మల్లయ్య (మాజీ ఎంపీటీసీ),కంచి లలిత (మాజీ కౌన్సిలర్),పంగరెక్క స్వాతి,కుశంగల రాజు,బీరం సతీష్,మాల మహేష్,బీరం శివుడు,బల్లెం లక్ష్మణ్,మిరియాల బాలశౌరి,కొప్పుల ప్రేమ్ బాబు,నెల్లి సూరిబాబు,కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఇండ్ల స్థలాల కోసం బీజేపీ పోరాటానికి సిద్ధం

*బీబీనగర్,నవంబర్ 16 ప్రభాతవార్త :*

పేద ప్రజలకు ఇండ్ల స్థలాల కోసం బీజేపీ పార్టీ పోరాటానికి సిద్ధంగా ఉందని మండల బిజెపి పార్టీ అద్యక్షుడు భువనగిరి సదానందం గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని కొండమడుగు గ్రామంలో ఇంటి స్థలం లేని పేద ప్రజల కుటుంబాల కోసం శాశ్వత నివాసం కల్పించేందుకు పార్టీ తరపున అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఇంటి స్థలాలు ఇస్తామని ప్రజలకు హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత అది మరిచిపోయి మొహం చాటేసారన్నారు. పేదల పక్షాన నిలవడానికి బీజేపీ పార్టీ చర్యలు ప్రారంభించిందని వెల్లడించారు. కొండమడుగు గ్రామ పరిధిలోని సర్వే



నంబర్ 120లో దాదాపు ఏడు ఎకరాల భూమిని నిజంగా అర్హులైన పేదలకు పంచే వరకు తాము వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ఎలాంటి అడ్డంకులు వచ్చినా పేదలకు ఇంటి స్థలాలు కచ్చితంగా అందజేస్తామని హామీ ఇస్తూ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఇంటి స్థలానికి సంబందించిన లేఅవుట్ నమూనాను ఆవిష్కరించారు. నాయకులు ,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

*బీబీనగర్, నవంబర్ 16 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని జైనపల్లి గ్రామానికి చెందిన గురుస్వామి తంతరపల్లి అంజయ్య గౌడ్ 18వ మహా పడిపూజ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరేగింపు, అభిషేకం మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి, గురు స్వాములు శుక్లాం రాజ మల్లేష్, శ్రీరాం గౌడ్, ఆంజనేయులు, చంద్రమోళి గౌడ్, అమర్ లింగం గౌడ్ స్వాములు పాల్గొన్నారు.



## నేడు ఉదయం 8గంటల నుండి విద్యుత్ అంతరాయం

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 16 (ప్రభాత వార్త)*

జాజిరెడ్డిగూడెం మండలంలో సోమవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పర్సాయపల్లి ఫీడర్, తుంగగూడెం ఫీడర్, అలాగే కోడూరు పరిధిలో సూర్య నాయక్ తండ ఫీడర్‌లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుంది. వ్యవస్థాపక మరమ్మతులు, సాంకేతిక పనుల నిర్వహణ దృష్ట్యా ఈ చర్య చేపట్టినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.ప్రజలు అసౌకర్యాన్ని నివారించుకోవాలని, అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచించారు.

## యూ షైన్ బ్యూటీ అండ్ సెలబ్రేషన్స్ ప్రారంభం



*సూర్యాపేట టౌన్, నవంబర్ 16, ప్రభాతవార్త*

:జిల్లా కేంద్రంలోని డీ మార్ట్ సమీపంలోని రాజారాం కాలేజీ వద్ద సోనగంటి ఉషారాణి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూ షైన్ బ్యూటీ అండ్ సెలబ్రేషన్స్ ను శిపా బ్యూటీ పార్లర్ కాజల్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా యువత అందం, అలంకరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.వారి అభిరుచికి తగ్గట్టుగా సేవలు అందించి ఆదరణ పొందాలని అన్నారు.అనంతరంయూ షైన్ బ్యూటీ అండ్ సెలబ్రేషన్స్ నిర్వాహకురాలు సోనగంటి ఉషారాణి మాట్లాడుతూ తమ బ్యూటీ పార్లర్ నందు యువత, మహిళల అభిరుచికి తగినట్టుగా మారుతున్న ట్రెండ్,ఫ్యాషన్ కు అనుగుణంగా అన్ని రకాల బ్యూటీ సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.పార్టీలకు, శుభకార్యాలకు ప్రత్యేక సేవలు అందిస్తామన్నారు.తాము అందించే మేకప్, మెహంది,థ్రెడింగ్, ఫేషియల్, హెయిర్ కట్, వాక్సింగ్, పెడిక్యూర్, మ్యానిక్యూర్, హెయిర్ అండ్ ఫేస్ స్పా వంటి బ్యూటీ సేవలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత మహిళలు వినియోగించుకొని తమను ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సోమలక్ష్మీ ,నాగమణి,మధుర, షమీన్,లత,స్రవంతి,రేణుక, అంజలీ,మోనిక, శ్రీవాణి, మాధురి, శీనివాసచారి,సోమయ్య చారి,సత్యనారాయణ చారి,ఉపేందర్,నర్సయ్య, సైదాచారి,మధు,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



*భువనగిరి రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త*

:భువనగిరి మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం తేల్జూరి శ్రీశైలం, మల్లిక దంపతుల ఆధ్వర్యంలో అభిషేకాలు,పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో అయ్యప్ప సన్నిధాన గురుస్వామి చిట్టోజు శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా సన్నిదాన స్వాములు ఎల్లయ్య స్వామి, వాసగోని సాయి, బ్రహ్మచారి, అయ్యప్ప, మద్దెల శంకర్, చింతల గోపి, మధు, మల్లికార్జున్, పచ్చిమట్ల శివమణి, జిట్టా శ్రీకాంత్ రెడ్డి, అజయ్, కొత్త వినయ్, మల్లికార్జున్ యాదవ్, చిట్టోజు అఖిల్, చింతల శివమణి,గ్రామ పెద్దలు జక్క బలవంత రెడ్డి, తేల్జూరి మల్లేష్ యాదవ్, తేల్జూరి రాముల యాదవ్, స్వామి భక్తుడు కొండూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం





*తిరుమలగిరి నవంబర్ 16 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు ఆదివారం నాడు తిరుమలగిరి మునిసిపల్ కేంద్రంలోని పలువార్డులలో అధికారులు, కార్యకరక్తలతో కలిసి బైక్పై పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని, పరిష్కారానికి కృషిచేస్తానని హామీఇస్తూ, వెంటనే అధికారులకు ఆదేశించారు. ఉదయం 10గంటలనుండి మద్యాహ్నం ఒంటిగంట వరకు 2.3.4.6.7.14, 15 వారులలో పర్యటించారు. ప్రజలు తో తమవార్డులల్లో సీసీ, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంట మునిసిపల్ ఏఈ, నిబ్బందికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు, మునిసిపల్ కేంద్రంలోని వినాయకుని గుడి వద్దనుండి కోటిలింగాల గుడి వరకు సీసీరోడ్డు, డ్రైనేజీ, సుందరయ్య కాలనీ, జం కాలకాలనీ, పద్మశాలికాలనీ, తిరుమలహిల్స్,7. 14, 15 వార్డులల్లో సీసీరోడ్లు, డ్రైనేజీల కోసం మునిసిపాలిటికి మంజూరైన 15కోట్ల నిధులను ఖర్చుచేయనున్నట్లు తెలిపారు. రెండునెలల్లో పనులు ప్రారంభిస్తామని పలువారుల ప్రజలకు హామీఇచ్చారు. అందరి సహకారంతో తిరుపతి మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నా ధ్యేయం అన్నారు మున్సిపాలిటీకి 15 కోట్లు గాక ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఇంకో పది పదిహేను కోట్ల వరకైనా మంజూరు చేయించి అన్ని విధాలుగా మున్సిపాలిటీ అభివృద్ధి చేయడమే లక్ష్యమని అని ఆయన అన్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీ లోని అంబేద్కర్ నగర్లో ట్రైన్ సీసీ రోడ్లు అవసరం ఉన్నాయని అక్కడ కూడా ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు తిరుమలగిరి మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇల్లు రెండు రోజుల్లో లిస్టు ఫైనల్ చేసి అర్హులైన పేదవారికి ఇండ్లు మంజూరు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు ఇండ్లు ఉన్నవారికి కాకుండా లేని ప్రతి పేదవానికి ఇల్లు మంజూరు చేయించి కటిస్తామని ఆయన చెప్పారు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉంటూ పేదల కోసమే పనిచేస్తుందని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ పిఎసిఎస్ చైర్మన్ పాలవు చంద్రశేఖర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూలా అశోక్ రెడ్డి కడియం పరమేష్ బత్తుల శ్రీనివాస్ గిలకత్తుల రాము గౌడ్ మూల రవీందర్ రెడ్డి తిరుమణి యాదగిరి శాగంటి రాములు కుదురుపాక రాములు బానోతు కృష్ణ నాయక్ పత్తేపురం సుధాకర్ బోళ్ల వంశీ లింగాల సురేష్ మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిఫాల్ట్ మిల్లర్లపై కొరడా

### సకాలంలో సీఎంఆర్ ఇవ్వని మిల్లులపై చర్యలు

### ఆ మిల్లులకు సీఎంఆర్ ఇవ్వొద్దని పౌరసరఫరాల శాఖ సంస్థ నిర్ణయం

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోలు వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్న డిఫాల్ట్ మిల్లర్లపై ఈసారి ప్రభుత్వం గట్టి కొరడా ఝుళిపించింది. సకాలంలో సీఎంఆర్ (సీవిల్ సప్లైస్ మిల్లింగ్ రిటర్న్స్) ఇవ్వని మిల్లులపై కఠిన చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ స్పష్టం చేసింది. సీఎంఆర్ని సమర్పించని మిల్లులకు ఇకపై ధాన్యం కొనుగోలు బస్తాలు కేటాయించవద్దని సివిల్ సప్లై శాఖ ఆదేశాలు జారీ చేయడంతో ప్రభుత్వానికి మిల్లుల్లో దిగుమతి చేసుకున్న ధాన్యాన్ని బియ్యం గా మార్చి సీఎంఆర్ రూపకంగా ఇవ్వని మిల్లర్ల పట్ల కఠినంగానే వ్యవహరించే పరిస్థితి అనిపిస్తుంది. ఇందులో భాగంగానే యాదాద్రి భువనగిరి జిల్లాలో సివిల్ సప్లై సంస్థ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు సీఎంఆర్ ఇవ్వని మిల్లులకు ఎట్టి పరిస్థితుల్లో ధాన్యాన్ని ఇవ్వొద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో రెవిన్యూ అదనప కలెక్టర్ జి వీరారెడ్డి సారథ్యంలో నిజాయితీగా ఎప్పటికప్పుడు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సీఎంఆర్ ఇస్తున్న మిల్లులకే ధాన్యం దిగుమతి చేసేలా సివిల్ సప్లై శాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో అక్రమాలకు పాల్పడ్డ పిల్లలకు గట్టి షాక్ ఇచ్చినట్లు అయ్యింది. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో 41 బాయిల్డ్ రైస్ మిల్లులు, 11 రా రైస్ మిల్లులతో కలిపి మొత్తం 52 మిల్లులు కొనసాగుతున్నాయి. ఇందులో ప్రస్తుతం 40 మిల్లులకు మాత్రమే కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని దిగుమతి చేస్తున్నారు . ప్రభుత్వం వేలం వేసిన ధాన్యాన్ని మింగిన మిల్లులకు ధాన్యం ఇవ్వకుండా జిల్లా కలెక్టర్ చెక్ పెట్టారు. దీంతో నిజాయితీగా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎప్పటికప్పుడు సీఎం ఆర్ ఇచ్చే మిల్లుల యజమానుల నుంచి సానుకూలత వ్యక్తం అవుతుంది.

### సీఎంఆర్ లేమితో ప్రభుత్వానికి భారీ నష్టం.

..సమయానికి సీఎంఆర్ ఇవ్వకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వ గోదాముల్లో నిల్వలు తగ్గిపోవడంతో పాటు ఆర్థిక నష్టం కూడా తలెత్తుతోంది. కొంతమంది మిల్లర్లు ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతుండటంతో కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. 2022..23రబీ సీజన్లలో సీఎంఆర్ బకాయిలు నేపథ్యంలో, ప్రతి మిల్లుపై రికార్డుల విచారణకు ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం.

### మిల్లర్లపై క్రిమినల్ కేసుల హెచ్చరిక.

.అక్రమాలకు పాల్పడిన వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడానికైనా వెనకడుగు ఉండదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం బస్తాలను ఉద్దేశపూర్వకంగా మళ్లించడం, బియ్యాన్ని మార్కెట్లోకి మళ్లించటం, తక్కువ నాణ్యతతో సీఎంఆర్ ఇవ్వడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణించనున్నట్టు అధికార వర్గాల సమాచారం.కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేయడంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఎటువంటి అక్రమాలకు పాల్పడిన బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

### ప్రైవేట్ గోదాముల లీజ్ దిశగా అడుగులు.

.కొనుగోలు వేగం పెరగడంతో ప్రభుత్వ గోదాములు నిండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రైవేటు గోదాములను లీజుకు తీసుకునేందుకు అధికారులు ఇప్పటికే చర్చలు ప్రారంభించారు. గోదాం ధృవీకరణ, అగ్ని భద్రత, దూరం, నిల్వ సౌకర్యాలను పరిశీలించే ప్రత్యేక బృందాలు వివిధ మండలాల్లో తనిఖీలు చేస్తున్నాయి.గోదాం లభ్యత పెరగడం వల్ల ధాన్యం నిల్వ సమస్యలు తగ్గి రైతులు కేంద్రాల వద్ద అనవసరంగా వేచి ఉండే పరిస్థితి తొలగనుందని అధికారులు అంటున్నారు.

### ఉమ్మడి జిల్లాలో మాయమైన టెండర్ ధాన్యం వివరాలు ఇవే..

.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారుగా 843 కోట్ల విలువ చేసే వేలం వేసిన ధాన్యం మాయమైందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ప్రభుత్వం వేలం వేసిన ధాన్యంలో వాస్తవంగాయాదాద్రి భువనగిరిజిల్లాలో 1 లక్ష,86 వేల 181 మెట్రిక్ దాన్యం ఉంటేఅందులో కేవలం 262 ఆర్వోల ద్వారాసుమారుగా1,53,867 మెట్రిక్ టన్నుల ధాన్యాన్నికొంతమంది మిల్లర్లు నిజాయితీగా ఎగుమతి చేస్తేసుమారుగా 73 కోట్ల విలువ చేసే మరో 32314మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంతమంది రైస్ మిల్లర్లునేటికీఎగుమతి చేయాల్సి ఉంది. అదే నల్లగొండ జిల్లాలో130 రైస్ మిల్లులకు సుమారుగా3,04,833 మెట్రిక్ టన్నుల ధాన్యానికి టెండర్ వేస్తేఇప్పటి వరకు కేవలం 339ఆర్వోలద్వారా సుమారుగా 1,92,653 మెట్రిక్టన్నుధాన్యాన్ని ప్రభుత్వానికి ఎగుమతిచేస్తే సుమారుగా249 కోట్ల విలువ చేసే మరో1,12,180 మెట్రిక్ టన్నుల ధాన్యాన్నికొంతమందిమిల్లర్లు నేటికీ ప్రభుత్వానికి ఎగుమతిచేయాల్సి ఉంది. అదే సూర్యాపేట జిల్లాలో 69 మిల్లుల్లోసుమారుగా 2,98,259 మెట్రిక్ టన్నుల ధాన్యానికివేలం వేస్తే అందులో కేవలం 173 ఆర్వోల ద్వారా59,847 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమేప్రభుత్వానికి ఎగుమతి చేస్తే సుమారుగా 531కోట్లవిలువ చేసే 2,38,411 మెట్రిక్ టన్నుల ధాన్యాన్నిప్రభుత్వానికి నేటికి ఎగుమతి చేయాల్సి ఉన్నట్లుతెలుస్తుంది .ఉమ్మడి నల్గొండ జిల్లాలోసుమారుగా 843 కోట్ల రూపాయల విలువ చేసే ధాన్యం మాయమైనట్లు తెలుస్తుంది.

### వేగం పుంజుకోనున్న ధాన్యం కొనుగోలు

. అవకతవకలకు పాల్పడుతున్న వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో కేంద్రాల వద్ద కొనుగోళ్ల ప్రక్రియ వేగం పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. మిల్లర్లు కూడా సీఎంఆర్ ఆలస్యం చేస్తే తక్షణం బ్లాక్లిస్ట్ చేసి సీజన్ మొత్తం కేటాయింపులను నిలిపివేసే అవకాశం ఉన్నందున బియ్యం రిటర్న్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు.ఈసారి పంట భారీగా మార్కెట్యార్డులకు చేరుతున్న దృష్ట్యా,వేగవంతమైన తూకం ప్రక్రియ కొనసాగుతుంది. మొత్తానికిసీఎంఆర్ డిఫాల్ట్ మిల్లర్లపై కొరడా ఝుళిపించడం, గోదాముల విస్తరణ, మిల్లింగ్ వ్యవస్థపై కఠిన నియంత్రణలు, ఇవన్నీ ఈ సీజన్ కొనుగోళ్లకు కొత్త వేగం తీసుకురానున్నాయి. అక్రమార్కులపై పర్యవేక్షణ కఠినమైనందున ధాన్యం కొనుగోలు సజావుగా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# నేడు పత్తి కొనుగోలు కేంద్రాలు బంద్

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త*



:తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు నేటి నుండి బంద్ పాటిస్తున్న నేపథ్యంలో జిల్లా పరిధిలోని రైతులు యాప్ లో 17 వ తేదీన పత్తి అమ్మకల కోసం సిసిఐ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకున్న రైతులు రద్దు చేసుకోవాలని కోరారు.అదే విధంగా పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాలకు,జిన్నింగ్ మిల్లులకు అమ్మకానికి తీసుకురావద్దని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, మర్రిగూడెం, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్, గుర్రంపోడు, దామరచర్ల, అడవిదేవులపల్లి, నార్కెట్‌పల్లి

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364